# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

గురువారం
హైదరాబాద్
06.03.2025

సంపుటి : 15 సంచిక: 177
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## ఫైనల్‌లో భారత్‌తో కివీస్ ఢీ

స్పోర్ట్స్ : ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ప్రత్యర్థి ఎవరనేది తేలిపోయింది. మరోసారి భారత్, న్యూజిలాండ్ జట్లు దుబాయ్ వేదికగా పోటీపడి టైటిల్ వేట సాగించబోతున్నాయి. లాహోర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీస్ పోరులో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ భారీగా పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్ సెంచరీలతో కదం తొక్కడంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 362 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (101 బంతుల్లో 108), కేన్ విలియమ్సన్ (94 బంతుల్లో 102) బౌండరీలతో హోరెత్తించారు. పటిష్టమైన దక్షిణాఫ్రికా బౌలింగ్‌ను తుత్తునియలు చేశారు. వీరికి గ్లెన్ ఫిలిప్స్ (27 బంతుల్లో 49 నాటౌట్), డారెల్ మిచెల్ (37 బంతుల్లో 49) అద్భుత సహకారాన్ని అందించారు. దీంతో న్యూజిలాండ్ 362 పరుగులు చేసి న్యూజిలాండ్ ఎదుట భారీ లక్ష్యాన్ని ఉంచింది. దక్షిణాఫ్రికా బౌలర్లు అందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఎంగిడి మూడు, రబాడా రెండు వికెట్లు పడగొట్టారు. ముల్డర్ ఒక వికెట్ తీశాడు. 363 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాకు ఛేజింగ్ చాలా కష్టంగా మారిపోయింది. సాధించాల్సిన రన్‌రేట్ ఎక్కువగా ఉండడంతో పాటు న్యూజిలాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో దక్షిణాఫ్రికా బ్యాటర్లు ఆరంభం నుంచే ఒత్తిడికి లొంగిపోయారు.

# ప్లీజ్ ఒక్క ఛాన్స్ ఇవ్వండి!

## కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే ఎమ్మెల్సీల స్థానాల కోసం తీవ్ర పోటీ

- గాంధీభవన్‌కు క్యూ కడుతున్న ఎమ్మెల్సీ ఆశావహులు
- 20 మంది ఎమ్మెల్యేలకు ఒక ఎమ్మెల్సీ పదవి
- కాంగ్రెస్ 4, బీఆర్ఎస్‌కు ఒక్క స్థానం దక్కే చాన్స్
- రెండు పార్టీల్లోనూ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా అవకాశం కోసం పైరవీలు
- అభ్యర్థులను ఎంపిక చేసేందుకు పీసీసీ కోర్ కమిటీ కసరత్తు
- క్యాండిడేట్స్ ఎంపికకు అనుసరించాల్సిన విధి విధానాలపై సీఎం రేవంత్ నివాసం చర్చ
- హాజరైన కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్:** రాష్ట్రంలో మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవుల భర్తీ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. మెజార్టీ ఎమ్మెల్యేల ప్రకారం ఈ మొత్తం 5 ఎమ్మెల్సీ సీట్లకు గానూ అధికార కాంగ్రెస్ పార్టీకి 4, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి ఒక సీటు దక్కనుంది. అయితే ఇవి ఎవరికి ఇవ్వాలి అనేదే ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఇక రెండు పార్టీల్లోనూ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా అవకాశం కోసం చాలా మంది ఆశావహులే ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీ ఎవరికి అవకాశం కల్పిస్తుందనే ఉత్కంఠ వారిలో నెలకొంది. ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కోర్ కమిటీ తాజాగా భేటీ అయింది. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొని గంటకుపైగా చర్చించారు. అయితే ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి అనుసరించాల్సిన విధివిధానాలపై ఈ సమావేశంలో ఈ నేతలు చర్చించినట్లు సమాచారం. ఈనెల 29వ తేదీతో తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. అయితే ఈ ఎమ్మెల్సీ ఖాళీలను భర్తీ చేసేందుకు ఇప్పటికే ఎన్నికల సంఘం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఈ ఎమ్మెల్సీలుగా పోటీ చేసేవారు నామినేషన్‌లు దాఖలు చేసుకోవడానికి ఈనెల 10వ తేదీ వరకు గడువు విధించింది. ఇక ఖాళీ కానున్న 5 ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్‌కు, మిగిలిన 4 ఖాళీలు కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి.

**బీఆర్ఎస్ మళ్లీ మాకే ఇవ్వండి..**

ఈ స్థానాలను భర్తీ చేసేందుకు మార్చి 20వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ రావటంతో... అధికార పార్టీనే కాదు ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా సిద్ధమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. సంఖ్యా బలం పరంగా చూస్తే... వారికే మెజార్టీ సీట్లు దక్కనున్నాయి. ఇక ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి రెండు సీటు దక్కే అవకాశం ఉంది. రాష్ట్రంలో మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా... ఒక్క స్థానానికి 28 మంది సభ్యులను ప్రతిపాదికన తీసుకునే అవకాశం ఉంది. అయితే ఓటింగ్ లో పాల్గొనే వారి సంఖ్యను బటి ఇది మారవచ్చు. అయితే సంఖ్యా బలం ప్రకారం చూస్తే బీఆర్ఎస్ తరపున 38 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అయితే వీరిలో 10 మంది పార్టీ మారారు. ప్రస్తుతం వీరి బలం 28గా ఉంది. వీరి సంఖ్య ప్రకారం.. వీరి ఖాతాలోకి ఒక ఎమ్మెల్సీ సీటు వచ్చే అవకాశం ఉంది. మరో సీటు కోసం అభ్యర్థిని నిలబెడుతుందా..? లేదా అనేది పార్టీ నిర్ణయించే అవకాశం ఉంది. దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది. బీఆర్ఎస్ ఖాతాలోకి తప్పకుండా ఒక్క ఎమ్మెల్సీ సీటు రానుంది. అయితే ఈ సీటు కోసం పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు సామాజిక సమీకరణాలతో పాటు సీనియార్టీ, విధేయత వంటి అంశాలను తెరపైకి తీసుకువస్తున్నారు. ప్రస్తుతం రిటైర్ అవుతున్న మహ్మముద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి మరోసారి ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇటీవలనే సత్యవతి రాథోడ్ ను విప్ గా నియమించారు. అయితే మరోసారి తనకు అవకాశం పక్కా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## భారత్‌పై కూడా సుంకాలు విధిస్తున్నాం

- భారత్ మాపై 100 శాతం కంటే ఎక్కువ సుంకాలను వసూలు చేస్తోంది
- కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో బాంబు పేల్చిన డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్:** సుంకాల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఇప్పటికే కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. పెంచిన సుంకాలు మార్చి 4 (అమెరికా కాలమానం ప్రకారం) నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక భారత్‌పై విధించిన ప్రతీకార సుంకాలు వచ్చే నెల నుంచి అమలు కానున్నాయి. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయనున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ట్రంప్ ప్రసంగించారు. ఈ సందర్భంగా పదవి చేపట్టిన తర్వాత తాను చేసిన పనులు, సాధించిన విజయాల గురించి వివరించారు. ఇదే మీటింగ్‌లో భారత్, చైనా సహా పలు దేశాలపై విధించిన ప్రతీకార సుంకాలు వచ్చే నెల 2 నుంచి అమలు చేస్తామని వెల్లడించారు.

**మాపై 100 శాతం కంటే..**

కొన్ని దేశాలు దశాబ్దాల పాటూ అమెరికాపై టారిఫ్‌లు విధుస్తున్నట్లు ట్రంప్ ఈ సందర్భంగా తెలిపారు. యూరోపియన్ యూనియన్, చైనా, బ్రెజిల్, భారత్ వంటి చాలా దేశాలు తమ నుంచి అధిక సుంకాలు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ఇది చాలా అన్యాయమన్నారు. భారత్ తమపై 100 శాతం కంటే ఎక్కువ టారిఫ్‌లు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. 'భారత్ మాపై 100 శాతం కంటే ఎక్కువ సుంకాలను వసూలు చేస్తోంది. మా ఉత్పత్తులపై చైనా సగటు సుంకం మనం వసూలు చేసే దానికంటే రెండింతలు ఎక్కువ. ఇక దక్షిణ కొరియా సగటు సుంకం నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. ఇప్పుడు మనకు సమయం వచ్చింది' అని ట్రంప్ స్పష్టం చేశారు.



## కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్

- బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు
- కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్:** పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నేతృత్వంలో బీజేపీ మంచి విజయాలు సాధిస్తోందని కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడారు.' బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు. టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ.. రెండు ఎన్నికల్లో విజయం సాధించాం. ప్రధాని మోదీ నిజాయితీ పాలనను ప్రజలంతా గుర్తించారు. మోదీ పాలనా ప్రభావంతోనే విజయాలు సాధించగలుగుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా.. ప్రపంచంలో భారత్ విజయం, ఈ దేశంలో బీజేపీ విజయాన్ని ఎవరూ ఆపలేరన్న విషయం ఈరోజు స్పష్టమైంది. డబ్బుల సంచులకు దీటుగా ఓట్ల డబ్బాలు విజయం సాధించాయి.' అని బండి సంజయ్ అన్నారు.

# ఉత్తర తెలంగాణ బీజేపీదే

## రెండు ఎమ్మెల్సీ స్థానాలు కైవసం చేసుకున్న కాషాయం పార్టీ

- కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య..
- అవే జిల్లాల గ్రాడ్యుయేట్ స్థానంతో అంజిరెడ్డి విక్టరీ
- ఉత్తర తెలంగాణలో పార్టీకి ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలతో బీజేపీ హవా



**హైదరాబాద్:** ఉత్తర తెలంగాణలో బీజేపీ వ్యూహం ఫలించింది. పక్కా ప్రణాళికతో రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెలిపించుకున్నది. ఇప్పటికే 8 ఎమ్మెల్యే స్థానాలు, 8 ఎంపీ స్థానాలు కైవసం చేసుకున్న బీజేపీ.. రెండు ఎమ్మెల్సీ స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ టీచర్స్ స్థానం నుంచి మల్క కొమరయ్య తొలి ప్రాధాన్యత ఓటుతో గెలవగా.. ఇదే స్థానం నుంచి గ్రాడ్యుయేట్‌లో బరిలో పోటీ చేసిన అంజిరెడ్డి గెలిచి ఉత్తర తెలంగాణలో బీజేపీ హవా చూపించింది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీజేపీ.. అంచనాలకు తగ్గట్లే పర్‌ఫామ్ చేసింది. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ నేతృత్వంలో ఎమ్మెల్సీల పట్టు నిలుపుకుంది. డబుల్ డిజిట్ సీట్లు టార్గెట్‌గా బరిలోకి దిగిన రాష్ట్ర నాయకత్వం.. గతం కంటే రెట్టింపు సీట్లు గెలిచి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా నిరూపించుకుంది. గతంలో ఒక అసెంబ్లీ స్థానంతో పాటు నాలుగు ఎంపీ సీట్లు గెలుచుకున్న బీజేపీ.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 8 అసెంబ్లీ స్థానాలతో పాటు.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అధికారపార్టీతో సరిసమానంగా 8 ఎంపీ స్థానాల్లో సత్తా చాటింది.

**నిరుద్యోగులకు కనెక్ట్..**

నామినేషన్లు పూర్తయ్యే నాటికి కాంగ్రెస్, బీజేపీ క్యాండిడేట్ల మధ్యే పోటీ ఉంటుందని అనుకున్నా.. ప్రసన్న హరికృష్ణ అనూహ్యంగా మిగతా ఇద్దరు క్యాండిడేట్లకు ప్రధాన ప్రత్యర్థిగా మారారు. రాష్ట్రంలో బీసీ నినాదం బలపడుతుండడం, చివరి రెండు రోజుల్లో బీఆర్ఎస్ లీడర్లు హరికృష్ణ కోసం పని చేయడంతో రేసులోకి వచ్చారు. నిజానికి ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు ప్రయత్నించినా అవకాశం రాలేదు. ఆ తర్వాత బీఆర్ఎస్ తరపున పోటీ చేయాలని కూడా ప్లాన్ చేశారు. అది కూడా వర్కౌట్ కాలేదు. దీంతో బీఎస్పీ తరపున బరిలోకి దిగారు. కాంపిటీటివ్ బుక్స్ రచయితగా పేరున్న వ్యక్తి కావడంతో.. గ్రాడ్యుయేట్లకు అందులోనూ ప్రధానంగా నిరుద్యోగులకు ఆయన బాగా కనెక్ట్ అయ్యారు. చివరి నిమిషంలో బీఆర్ఎస్ పరోక్ష మద్దతు కూడా కలిసొచ్చినట్లయింది. కానీ ఆయన మూడో స్థానానికే పరిమితమయ్యారు.



## ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుకు బిగుస్తున్న ఉచ్చు!

- విదేశాల్లో ఉన్న ఇద్దరు నిందితులకు రెడ్ కార్నర్ నోటీసు
- వారిని రాష్ట్రానికి రప్పించే ప్రయత్నంలో కీలక ముందడుగు
- హైదరాబాద్ పోలీసులు ఇచ్చిన అన్ని పత్రాలతో సీబీఐ సంతృప్తి
- రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని ఇంటర్ పోల్‌ను కోరిన సీబీఐ


**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక పరిణామం చోటుచేసుకుంది. సీబీఐ ద్వారా ఇంటర్ పోల్‌కు రెడ్ కార్నర్ నోటీసు పత్రాలు చేరుకున్నాయి. ఈ క్రమంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు అమెరికాను వదిలి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. బెల్జియంలో శ్రవణ్‌రావు, కెనడాలో ప్రభాకర్‌రావు ఉన్నట్టు సమాచారం. తెలంగాణలో రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హైదరాబాద్ పోలీసులు ఇచ్చిన అన్ని పత్రాలతో సీబీఐ సంతృప్తి చెందారు. దీంతో, కేసు దర్యాప్తులో తమ వంతు సాయం అందించారు. ఈ నేపథ్యంలోనే ఇద్దరు నిందితులపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని సీబీఐ.. ఇంటర్ పోల్‌ను కోరింది. దీంతో, సీబీఐ ద్వారా ఇంటర్ పోల్‌కు రెడ్ కార్నర్ నోటీసు పత్రాలు చేరుకున్నాయి. అనంతరం స్పందించిన ఇంటర్ పోల్ అధికారులు.. 196 దేశాల ప్రతినిధులను అప్రమత్తం చేయనున్నారు. అయితే, ఇప్పటికే నిందితులు ఇద్దరూ అమెరికాను వీడినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం బెల్జియంలో శ్రవణ్‌రావు, కెనడాలో ప్రభాకర్‌రావు ఉన్నట్టు సమాచారం. కాగా, ఇంటర్ పోల్ నుంచి రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయితే ఇద్దరిని ఇండియాకు రప్పించే ప్రయత్నాల్లో హైదరాబాద్ పోలీసులు ఉన్నారు. సంచలనం సృష్టించిన ఫోన్ టాపింగ్ కేసులో గతేడాది మార్చి 24న భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావులను పోలీసులు అరెస్ట్ చేసి చంచల్‌గూడ జైలుకు రిమాండ్‌కు తరలించగా.. తిరుపతన్న సుప్రీంకోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకొని ఇటీవలే జైలు నుంచి విడుదలయ్యారు.

**ఇమ్మిగ్రేషన్ అధికారులు అలర్ట్..?**

సీబీఐ పంపిన రెడ్ కార్నర్ నోటీసులను ఇంటర్ పోల్ అధికారులు పరిశీలించారు. ఎందుకంటే ఇంటర్‌పోల్ ఏజెన్సీ ప్రతినిధులు 196 దేశాల ఇమ్మిగ్రేషన్ అధికారులను అలర్ట్ చేశారు. సీబీఐ అందించిన వివరాలను ఇంటర్ పోల్ అధికారులు వాటిని ఆయా ఆదేశాలను పంపినట్టు సమాచారం. నిందితులు ఏ దేశం పౌరసత్వం ఉన్నప్పటికీ, వారిని అరెస్టు చేసి విచారించే అధికారం ఇంటర్‌పోల్‌కు ఉందని ఓ పోలీసు అధికారి చెబుతున్నారు. ఇంటర్ పోల్ నుంచి రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయితే వీరిద్దర్నీ ఇండియాకు రప్పించే ప్రయత్నాల్లో హైదరాబాద్ పోలీసులు నిమగ్నమయ్యారు.

## రేవంత్ వస్తానంటే బీజేపీలోకి ఆహ్వానిస్తాం

- ఆయనను తీసుకుంటారా? లేదా అనేది మాత్రం నా చేతిలో లేదు
- కాంగ్రెస్ గవర్నమెంట్‌లో అడ్మినిస్ట్రేషన్ వాక్యూమ్ ఉంది
- రాష్ట్ర అభివృద్ధిని కిషన్ రెడ్డి ఎందుకు అడ్డుకుంటారు?



హైదరాబాద్: బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఇస్తోంది.. కానీ కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని రేవంత్ అంటున్నారని అన్నారు.. ఇటీవల ఓ సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తెలంగాణకు మోడీ 7 జవహర్ నవోదయ విద్యాలయాలు ఇచ్చారు. నా పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ లో ఒకటి చొప్పున రెండు వచ్చాయి. పార్టీలకతీతంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా మాట్లాడాను. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఎక్కువగా చేరుతారు కాబట్టి జిల్లా కేంద్రంలో పెట్టాలని నిర్ణయించాం. నిజామాబాద్ లో స్టార్ట్ అయింది.. ఆల్రెడీ కొనసాగుతోంది. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ లో పెట్టాలని ప్రెజర్ పెడితే నేను ఆయన్ను ఒప్పించుకున్నా. అన్నీ ఒకే అనుకున్నాక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ల్యాండ్ ఇచ్చారు. ఆ ల్యాండ్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరవనట్టేనా. వీళ్లకు పని చేయడం చేతకాదు. చేస్తున్న వారిని చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారు. సుదర్శన్ లెటర్ హెడ్ కూడా కొట్టించుకోవడం లేదు. మంత్రి పదవి ఇచ్చాకే లెటర్ హెడ్ సిద్ధం చేసుకుంటాడట. ఆయనకు మతిస్థిమితం పీకింది.. ముసలోడికి ఏదీ చేతకావడం లేదు. ఏం చేస్తున్నాడో కూడా అర్థం కావడం లేదు. తెల్ల బట్టలు వేసుకుని బిల్డప్ ఇవ్వడం తప్ప ఏం పీకుతున్నాడు. పనికిమాలిన రాజకీయాలతో మంచి ఇనిస్టిట్యూట్ లు రాకుండా పోతున్నాయి. గల్లీ లీడర్ లాగా సుదర్శన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇంకా బుద్ధిలేకుండా మంత్రి పదవి కావాలని కోరుతున్నారు. నయా పైసా పని చేయడు.. ముస్లింల (తురక) ఓట్లతో గెలుస్తున్నాడు." అని ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## పింగిలి శ్రీ పాల్ రెడ్డి విజయంతో స్వీట్ల పంపిణీ



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,గోరి కొత్త పల్లి మండలము జగ్గయ్య పేట ఉన్నత పాఠశాలలో తాజాగా నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన పింగిలి శ్రీపాల్ రెడ్డివిజయం సాధించడం పట్ల జగ్గయ్య పేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు పిఆర్టియు మండల కమిటీ పక్షాన స్వీట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముందుగా పిఆర్టియు అధ్యక్షులు దుస్స సదాకర్ ప్రధాన కార్యదర్శి కొమి రెడ్డి మధుకర్ రెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీ ఆర్ టి యు ముందంజలో ఉంటుందని అందుకే ఉపాధ్యాయలోకం అధిక మెజార్టీతో శ్రీపాల్ రెడ్డి ను శాసనమండలికి పంపించడం జరిగిందన్నారు. త్వరలోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. శ్రీపాల్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించిన అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు కృత్సజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## రామకోటి రామరాజును ఘనంగా సన్మానించిన హర్యానా గవర్నర్, ఎంపీ



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుని కొండపోచమ్మ దేవాలయం వద్ద హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపి రఘునందన్ రావు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. గత 25 సంవత్సరాలనుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాలను లక్షలాది భక్తులచే 500కోట్ల లిఖిత సంఖ్యను దిగ్విజయంగా పూర్తి చేయించి 1000కోట్లకు శ్రీకారం చుట్టిన సందర్భంగా సన్మానించారు. ప్రతి వ్యక్తిని భక్తి మార్గం చూపుతూ, ఎన్నో కష్టాలు అనుభవించి రామనామమే ప్రాణమని నమ్మిన రామకోటి రామరాజుకు రామ భక్తి అమోఘమని ప్రత్యేకంగా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావు నమస్కారాలు తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్, కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన హామీలను అమలుపరచేందుకు క్యాబినెట్లో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి

- **బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు.**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను అమలుపరిచేందుకు గురువారం జరగనున్న క్యాబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్ బిల్లు శాసనసభలో ఆమోదించి కేంద్రానికి త్వరలో పంపి చట్టబద్ధతకై ఒత్తిడి తేవాలన్నారు. బీసీల రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్నారు. బీసీలకు బడ్జెట్లో సంవత్సరానికి రూ.20 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని హామీ ఇచ్చి గత బడ్జెట్లో 9200 కోట్లే కేటాయించి అన్యాయం చేశారని, రానున్న బడ్జెట్లో గతంలో తగ్గించిన 10,800 కోట్లు కలుపుకొని 30, 800 కోట్లు కేటాయించి బీసీల సమగ్ర అభివృద్ధికి సంక్షేమానికి నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమానికి సమగ్ర అభివృద్ధి కోసం ఎంబిసి మంత్రిత్వ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. బీసీ ఫెడరేషన్లు పునరుద్ధరించి పాలక మండలిలను ఏర్పాటు చేసి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలన్నారు. చేనేత, గీత, మత్స్య, క్షౌర, రజక, గొర్రెల పెంపకం దారుల, కంసాలి, కంచరి, కమ్మరి, వడ్రంగి, కుమ్మరి తదితర చేతివృత్తుల వారికి ఇచ్చిన అనేక హామీలు అధికారంలోకి వచ్చి 15 మాసాలు గడిచిన అమలు పరిచేందుకు చర్యలు చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

## సీనియర్ న్యాయవాది చెర్ల ఆనంద్ కుమార్ కన్నుమూత



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** గత రెండు వారాల క్రితం ఎదురుగట్ల గ్రామంలో యాక్సిడెంట్ జరగడంతో వేములవాడ సీనియర్ న్యాయవాది చెర్ల ఆనంద్ కుమార్ తలకు బలమైన గాయాలవగా హుటా హుటిన హైదరాబాద్‌కు తరలించారు. అప్పటినుండి చికిత్స పొందుతున్న ఆయన బుధవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఆయన స్వగ్రామం వేములవాడ మండలం శాత్రాజుపల్లి గ్రామానికి చెందినవారు.

## ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు సతీష్



**చట్టం, బాన్సువాడ :** ఆపదల్లో ఆదుకునే ఆపద్బాంధవుడు. కష్టాల్లో ఉన్న ప్రజలకు భరోసానిచ్చే ఆపన్న హస్తం. నిరుపేదలకు అండగా నిలిస్తున్నాడు. బీర్కూర్ మండల మాజీ జడ్పిటిసి ద్రోణావల్లి సతీష్‌కు నియోజకవర్గంలో అదర్శంగా నిలుస్తున్నాడు. ఇందులో భాగంగా బీర్కూర్ మండలంలో వారం రోజుల క్రితం విద్యుత్ ఘాతంతో కామారెడ్డి జిల్లా బీర్కూర్ దళితవాడలో మూడు పెంకుటిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయి రోడ్డును పడ్డ బాధితులను ఆదుకోవడానికి మానవతా దృక్పథంతో మల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటి సభ్యులు ద్రోణవల్లి సతీష్ బుధవారం అగ్ని బాధిత కుటుంబాలకు తన వంతుగా సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఒక కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు నగదును అందజేశారు. ఇల్లు నిర్మించుకుంటే తన వంతుగా ఆర్థిక సాయం అందిస్తానని భరోసా కల్పించారు. జరిగిన ఘటనపై ద్రోణవల్లి సతీష్ విచారం వ్యక్తం చేశారు. బాధితులకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటారని వారికి మనోధైర్యం కల్పించారు.

## పట్టుబడ్డ దొంగ



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం దేగాం, మిర్దాపల్లి గ్రామాలలో అర్ధరాత్రి పూట తాళం వేసి ఉన్న ఇండ్లలో జరిగిన దొంగతనం కేసులలో నిందితుడు అయిన అలకుంట శ్రీనివాస్, అనే దొంగను బుధవారం రోజు నాడు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పాత బస్ స్టాండ్ దగ్గర పట్టుకుని, అతని వద్ద నుండి దొంగతనం చేసిన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని అతన్ని జైలుకు పంపడం జరిగినదని ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి. సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రేవంత్ రెడ్డి నువ్వు తెలంగాణకు ముఖ్యమంత్రివా..? ఓల్డ్ సిటికి ముఖ్యమంత్రివా..?



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. పాలనలో పూర్తిగా వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా డైవర్షన్ రాజకీయాలను నడిపిస్తున్నారని విమర్శించారు. ఎస్ఎల్‌బిసి ఘటన, శాంతి భద్రతల సమస్య, ప్రజా తిరుగుబాటు, బీజేపీ ఎదుగుదల, ఇవన్నీ ఓర్చుకోలేక కిషన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కిషన్ రెడ్డి కృషి వల్లే మామూనూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, రామగుండం ఎరువుల పునరుద్దరణ, సమ్మక్కసరళమ్మ ట్రైబల్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు అందించిందని స్పష్టం చేశారు. బీజేపీ 8 ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడంతో రేవంత్ రెడ్డి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో అభివృద్ధి ప్రాజెక్టులకు బీజేపీ అడ్డుపడిందా? రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'ఓటుకు నోటు' కేసులో దొరికినవారు బీజేపీ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులను చిన్నచూపు చూస్తూ, ఓటు బ్యాంకు కోసం మతపరమైన ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. రంజాన్ సందర్భంగా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షల షెడ్యూల్ మారుస్తావా..? మధ్యాహ్నం భోజన సమయంలో పిల్లలను ఇబ్బంది పెట్టేలా టైం టేబుల్ మార్చడం ఏంటి అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హిందువుల ఓట్ల కోసం దేవతల మీద ప్రమాణం చేసి గెలిచాక, ఓ వర్గానికి జీ హుజుర్ అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమియతే ఇస్లామిక్ నిషేధిత సంస్థల కార్యక్రమాలకు ప్రభుత్వ ధనం ఖర్చు చేయడాన్ని తప్పుబట్టారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మార్చే సమయం దగ్గర్లోనే ఉంది అని హెచ్చరించారు. బీజేపీ మాత్రమే తెలంగాణ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది. రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి తుడుం దెబ్బ



**చట్టం, కొత్తగూడ :** మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ములుగు జిల్లా ఎటునాగారంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించే ఆదివాసి మహిళ అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేయాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనమ్ సందీప్ పిలుపునిచ్చారు.. బుధవారం నాడు మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామంలో మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభ యొక్క కరపత్రాలను స్థానిక తుడుం దెబ్బ కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూణెం సందీప్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి " తుడుం దెబ్బ " ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మార్చి 8, 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివాసి మహిళ రాష్ట్ర సదస్సు ములుగు జిల్లా ఏటూర్ నాగారం కేంద్రంలో ఉదయం 11 గంటలకు "Y జంక్షన్ వద్ద ఉన్న కుమ్రం భీం విగ్రహం " నుండి ఐటిడిఏ మీదిగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అనంతరం సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది. సాయంత్రం 04:00 గంటలకు ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక, ఆదివాసి మహిళా సంఘం ములుగు జిల్లా కమిటీ ఎన్నిక ఉన్నందున, అంతర్జాతీయ మహిళా సదస్సుకు ఆదివాసి ప్రజలు ఆదివాసి మహిళలు కార్యకర్తలు ఆదివాసి ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, బీజ్జ సందీప్, సిద్దబోయిన కిషోర్, మోకాళ బాబు తదితరులు పాల్గొన్నారు...

## రెండు కుటుంబాలకు బాసటగా నిలిచిన మహేష్ గుప్తా

- **పబ్బ మహేష్ గుప్తా కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు**



**చట్టం న్యూస్, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో రెండు బాధిత కుటుంబాలకు శివ్వంపేట మాజీ జడ్పిటిసి సభ్యులు ,ప్రముఖ సంఘ సేవకులు మహేష్‌గుప్తా బాసటగా నిలిచి ధైర్యం కల్పించారు. మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి యాదగిరి, అగస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మహేష్ గుప్తా బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా 5000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన యు.రామ గౌడ్ కూడా మృతి చెందడం జరిగింది .వారికుటుంబ సభ్యులను పరామర్శించి బాధితులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా మహేష్ గుప్తా అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు మహేష్ గుప్తాకు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, నాయకులు సదానందం ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షులు యు.వెంకటేష్ గౌడ్, తాటి కిష్టయ్య, సత్యనారాయణ గౌడ్, పి.నర్సింలు యాదవ్, శివరాజ్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, లింగంపల్లి శివయ్య, దుబ్బయ్య, డీ నర్సింలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్



**చట్టం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ గ్రామంలో రేణుక ఎల్లమ్మ జమదగ్నిలా కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

## ఎంపీఆర్డీ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన జహీరాబాద్ ఆర్డిఓ



**చట్టం న్యూస్ జహీరాబాద్:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 క్యాలెండర్ ను బుధవారం నాడు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ రామ్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులను అన్ని రంఘాల్లో రాణించాలని ఆయన అభిప్రాయపడ్డారు అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగులకు ఐదు శాతం ఇండ్లు కేటాయిస్తామని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్స్ జారీ చేసి 150రోజులు పని కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి కొన్నింటి నర్సింలు, మొగుడంపల్లి మండల యంపీఆర్డీ అధ్యక్షులు రాజకుమార్, జహీరాబాద్ యంపీఆర్డీ అధ్యక్షుడు మహమ్మద్ వాజిద్, ఉపాధ్యక్షులు మచ్చెందర్, బిస్మిల్లా, శోభన తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జిజ్ఞాసలో విద్యార్థులు



**చట్టం బిచ్కుంద :** కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ (సిసిఈ) హైదరాబాద్ వారు ప్రతి సంవత్సరం నిర్వహించే రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలలో కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నుండి ఎకనామిక్స్ విభాగం నుండి సోషియో ఎకానమీ కండిషన్ ఆఫ్ బీడీ వర్కర్స్ ఎట్ బిచ్కుంద మండల్ అనే అంశం, చరిత్ర విభాగం వారి కౌలాస్ పోర్ట్ హిస్టారికల్ మార్వెల్ అనే అంశం ఎంపికై హైదరాబాదులోని ఇందిర ప్రియదర్శిని నాంపల్లి కళాశాలలో నేడు ప్రదర్శించారు. జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ మరియు జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి .యాదగిరి గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభినవ్ అభిలాష



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ ప్రభుత్వ బాల, బాలికల జూనియర్ కళాశాలలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరీక్షల తొలిరోజు అయిన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరశురాం తదితరులు ఉన్నారు.

## విట్యాల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్ ప్రారంభోత్సవం



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** విట్యాల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ రోడ్డు నిర్మాణం మాజీ సర్పంచ్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో ప్రారంభమైంది.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా తెలంగాణ గ్రామాల్లో అభివృద్ధి ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా కొనసాగిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల అభివృద్ధికి భారీ నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలను వాయిదా వేసి మరిన్ని నిధులను కోల్పోయిందని విమర్శించారు. గత ప్రభుత్వాలు గ్రామ అభివృద్ధిపై నిర్లక్ష్యంగా వ్యవహరించగా, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తీరును కొనసాగిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. సీసీ రోడ్లు, వీధి దీపాలు, త్రాగునీరు వంటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించి అభివృద్ధికి సహకరించాలన్నారు.అందె బాబయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను త్వరగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీజేపీ కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సాధిస్తే, అది రాష్ట్రంలో పార్టీ అధికారానికి బాట వేస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పిట్టల సురేష్, రఘు గౌడ్, శివ శంకర్, వినోద్ నాయక్, విష్ణు, వెంకటేష్, సునీత, అభిరామ్, భైరమోని వెంకటేష్, రెబ్బనమోని యాదయ్య, జె. రమేష్, టిక్యా, జెటవత్ శ్రీను, చిన్న రాజు, కావలి యాదయ్య, సి. నర్సిములు, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు సీసీ రోడ్ నిర్మాణాన్ని హర్షించారు.

## ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు



**చట్టం బిచ్కుంద :** రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు బిచ్కుంద సీఐ నరేష్ తెలిపారు. బుధవారం మద్నూర్ మండలంలో పలు గ్రామాల వద్ద జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరిగే స్థలాలను పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా ఇలాంటి చర్యలు తీసుకోవాలో రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖ, జాతీయ రహదారి అధికారులు సిబ్బంది ఇలా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. ఆయనతో పాటు రవాణా శాఖ అధికారిని రజిని, తాసిల్దార్ ముజీబ్, ఎస్.ఐ విజయ్ కొండ ఉన్నారు.

# సొంత ప్రయోజనాల కోసం సిఎస్ఐ భూములు అమ్ముతున్నారు

- **ఆర్మూర్ సిఎస్ఐకి చెందిన 57 ఎకరాల భూములను అనుమతి లేకుండా విక్రయించారు.**
- **చర్చి ఆఫ్ సౌత్ ఇండియా అనుమతి లేకుండా లీజు, విక్రయాలు.**
- **సిఎస్ఐటిఏ ఉపాధ్యక్షులు గుండ్ర కృపానందం, లీగల్ బోర్డ్ కన్వీనర్ అనిల్ కుమార్.**

**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి లోని క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ స్థలంతో పాటు భవనాన్ని చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ అనుమతి లేకుండానే ఆరుగురు వ్యక్తులు లీజుకు ఇచ్చిన విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు సిఎస్ఐటిఏ ఉపాధ్యక్షులు గుండ్ర కృపానందం, లీగల్ బోర్డు కన్వీనర్ టి. అనిల్ కుమార్ చెప్పారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో బుధవారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డిచ్ పల్లిలో క్రిస్టియన్ మిషనరీ ఆధ్వర్యంలో గతంలో ఆసుపత్రిని ఏర్పాటు చేశారన్నారు. దీనికి అనుబంధంగా విక్టోరియా మెడికల్ కళాశాల భవనాన్ని నిర్మించారని వివరించారు. సర్వే నంబర్ 425/1 నుంచి 496/2లోని స్థలంతో పాటు భవనాన్ని చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా చెన్నై అనుమతి లేకుండానే ఆరుగురు వ్యక్తులు లీజుకు ఇచ్చారన్నారు. ఈ స్థలం, భవనం సిఎస్ఐ ట్రస్టుకు సంబంధించింది కాబట్టి లీజుకు ఇవ్వడం కుదరదన్నారు. లీజు చెల్లదనే విషయాన్ని జిల్లా రిజిస్ట్రార్ సైతం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ లీజును రద్దు చేయాలని కోరినట్లు తెలిపారు. ఆర్మూర్ లో సిఎస్ఐ చర్చి పరిధిలో గతంలో 63 ఎకరాల స్థలం ఉండగా ప్రస్తుతం కేవలం 6 ఎకరాల స్థలం మిగిలి ఉందన్నారు. మిగిలిన 57 ఎకరాల స్థలాన్ని కొందరు సొంత ప్రయోజనాల కోసం అమ్మి వేశారని ఆరోపించారు. కోట్ల రూపాయల విలువ గల స్థలాన్ని చర్చి ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ కంపెనీ డైరెక్టర్ల అనుమతి లేకుండా ఏవిధంగా విక్రయించారని వారు ప్రశ్నించారు. సిఎస్ఐ భూములను ఎవరు విక్రయించడానికి, లీజుకు ఇవ్వడానికి అధికారం లేదన్నారు. బిషప్స్, చర్చి ఫాదర్స్ కు సైతం ఎలాంటి అధికారం లేదని స్పష్టం చేశారు. సి ఎస్ ఐ విలువైన భూములను కాపాడడానికి లే కార్యదర్శి ఉంటారే తప్ప అమ్మడానికి కాదన్నారు. ఈమధ్య ఆర్మూర్ కమిటీ సభ్యుడు రేపల్లె బాబీ ప్రసాద్ భూములు, డబ్బుల విషయం పై ప్రశ్నిస్తే చర్చికి రావద్దని పాస్టర్ చెప్పడానికి వీలు లేదన్నారు. ఆర్మూర్ లో సమాధుల స్థలాన్ని, పాఠశాల స్థలాన్ని అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రస్తుతం చెన్నైలో ఏలాంటి ట్రస్టు లేదు కాబట్టి వీటి భూములను కాపాడడానికి తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. చర్చిలోని పాస్టర్స్, ఉపాధ్యాయులు వేతనాలు తీసుకుంటూ పనిచేసేవారని చెప్పారు. వీరు చర్చి పోషకులు, యజమానులపై అజమాయిషి చేస్తున్నారని చెప్పారు. చర్చిలోని సభ్యులను సస్పెండ్ చేయడం, బహిష్కరించడం చెల్లదన్నారు. బీసీ(సీ)లో ఉన్న క్రైస్తవులు మాత్రమే చర్చి కమిటీలలో సభ్యులుగా ఉండవచ్చని, మిగతావారు సభ్యులుగా ఉండరాదన్నారు. అయితే ఆర్మూర్ చర్చి కమిటీలో బీసీ(సీ) కానీ క్రైస్తవులు సైతం కమిటీ సభ్యులుగా ఉన్నట్లు తెలిసిందన్నారు. డిచ్ పల్లి, ఆర్మూర్ తో పాటు కొన్ని జిల్లాల్లో సిఎస్ఐటిఏకు ఎలాంటి సమాచారం లేకుండా, డైరెక్టర్ల తీర్మానాలు లేకుండా భూముల లీజు, విక్రయాలు చేసిన వాటిపై న్యాయస్థానం ద్వారా పోరాటం చేస్తామని వారు చెప్పారు. ఈ సమావేశంలో సి ఎస్ ఐ టి ఏ అధ్యక్షులు వీసి రవిచంద్రన్, ఆర్మూర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు రాపల్లి బాబీ ప్రసాద్, కన్వీనర్లు డేవిడ్ రాజ్, పాల్ రాజ్ పాల్గోన్నారు.




## మత్తు పదార్థాలు కాల్చివేత



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా జక్రాన్పల్లి మండలం పడ్కల్ గ్రామంలో గల శ్రీమెడికేర్ లో బుధవారం రోజు జిల్లా ప్రోహిబిషన్ & ఎక్సైజ్ అధికారి, నిజామాబాద్ సమక్షంలో డ్రై గంజాయి, అల్ప్రాజోలమ్ కాల్చి వేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ, స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి. స్టీవెన్సన్ తెలియజేశారు. డ్రగ్ డిస్పోజల్ కమిటీ, నిజామాబాద్ ఉత్తర్వుల ప్రకారం మేము 11 ఎన్డీపీఎస్ కేసులలో 08 కేసులలో 31.746 కిలోల ఎండు గంజాయి, 02 కేసులలో 25.2 కిలోల అల్ప్రాజోలం, 01 కేసులో 0.096 కిలోల హాషీష్ ఆయిల్, కాల్చి వేయడం జరిగిందని తెలిపారు. పారవేయబడిన ఔషధాల మొత్తం విలువ రూ. 2,60,41,650/ అక్షరాల రెండు కోట్ల అరవై లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల యాభై రూపాయలు విలువ ఉంటుందన్నారు.

## దేవాలయ దొంగ అరెస్ట్.. రిమాండ్ తరలింపు




**చట్టం ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలంలో పలు ఆలయాల్లో దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని ఎస్సై గణేశ్ తెలిపారు. తెర్లుమద్ది గ్రామానికి చెందిన మామిండ్ల ఆంజనేయులు గూడూరు, మొరాయిపల్లి గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో చోరీ చేస్తుండేవాడు. ఈ క్రమంలో పోలీసులు అతన్ని బుధవారం ఉదయం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని పేర్కొన్నారు.

## గడప ఏర్పాటులో బిజెపి నాయకులు

**చట్టం రాజంపేట :** మండలంలో ని పెద్దాయిపల్లి గ్రామ యాదవ గొల్ల సంఘం వారి ఆహ్వానం మేరకు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు మల్లన్న, ఎల్లమ్మ దేవాలయంలో గడప పెట్టే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం గుడికి సంబంధించి బిజెపి నాయకులు పనులను పర్యవేక్షించడం జరిగింది.



## బాదిత కుటుంబాలను పరామర్శించిన మోహన్ రావు పటేల్



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో సీనియర్ బిజెపి నాయకులు ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ ఆయా మండలాల్లో బాధిత కుటుంబాలకు బుధవారం పరామర్శించారు.కుంటాల మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మోహన్ రావ్ ప్రజా ట్రస్ట్ చైర్మెబ్ భోస్లే మోహన్ రావ్ పటేల్ కుంటాల మండలం కల్లూరు గ్రామానికి బద్దం మోహన్ రెడ్డి మాతృమూర్తి ఇటీవలే పరమపదించారు. కుంటాల గ్రామానికి చెందిన సాదుల సుదర్శన్ మరియు ప్రముఖ న్యాయవాది సాదుల గోవర్ధన్ తండ్రి సాదుల లింబాద్రి (RTD VRO) ఇటివలే పరమపాదించడం జరిగింది.ఈ నేపథ్యంలో మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ బుధవారం కల్లూరు కుంటాల గ్రామాల్లోని బాడిత కుటుంబాల నేరుగా ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించి మీ వెంట నేనున్నాను అంటూ ఇటువంటి ఆత్మ స్థాయిని కోల్పోకుండా ఉండాలంటూ ధైర్యాన్ని అందించారు. వీరి వెంట గ్రామస్తులు నాయకులు తదితరులు ఉన్నారు

## ప్రజలంతా బిజెపి వైపే

- **రానున్నది రామ రాజ్యమే**
- **ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్-**



**చట్టం, భైంసా;** రాష్ట్రంలో ప్రజలంతా బిజెపి వైపు ఉన్నారని, ఇక రాష్ట్రంలో రానున్నది రామ రాజ్యమేనని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనను ప్రజలు వ్యతిరేకిస్తున్నారనడానికి నిదర్శనం ఎమ్మెల్సీ ఎన్నికలేనన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల్లో రెండు స్థానాలు బిజెపి కైవసం చేసుకోవడం శుభసూచకమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారన్నారు. ఇక రాష్ట్రంలో రానున్నది రామరాజ్యమని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసిన పట్టభద్రులకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం ముధోల్ నియోజకవర్గంభారీ మెజార్టీ రావడం తో ప్రజలంతా కాషాయం వైపే ఉన్నారనడానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు, నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## బాసర ట్రిబుల్ ఐటీలో విద్యార్థులకు ప్రేరణ



చట్టం, బాసర : రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర ట్రిబుల్ ఐటీలో స్పందన ఈడ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ టీం, కౌన్సిలింగ్ మరియు స్టూడెంట్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్, స్పందన ఈడ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ టీం సభ్యులతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు సద్వినియోగం చేసుకొవాలని వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ పిలుపునిచ్చారు. మనోధైర్యంతోనే మనోవికాసం జరుగుతుందని తెలిపారు. అధైర్యపడితే అపజయాలు ఆహ్వానిస్తాయని ధైర్యంగా ముందుకెళ్తే విజయ సోపానం అవుతుందని పేర్కొన్నారు. జీవితం చాలా విలువైనది అని, విద్యార్థులు ఒత్తిడిని అధిగమించడం చాలా ముఖ్యం ప్రతికూల ఆలోచనలను సానుకూలంగా మార్చుకోవాలి కానీ, జీవితాన్ని అంత తేలికగా ముగించకూడదు అని SEIF ఫౌండర్ శామ్యూల్ రెడ్డి, SEIF డైరెక్టర్ జ్యోతిర్మయి విద్యార్థులకు తమ సలహా లని అందించారు. వీరి ఆధ్వర్యంలోనే సినీ నటుడు, మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్ విద్యార్థులలో చాలా ఉత్సాహాన్ని నింపుతూ ప్రేరణ కల్పించారు. డాక్టర్ భాగ్యమ్మ మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్పందన ఫౌండేషన్ యొక్క లక్ష్యాలను, వారు చేపడుతున్న కార్యక్రమాలని గూర్చి వివరించారు. రామలింగారెడ్డి అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో భాగంగానే శ్రీనివాస్ సైకాలజిస్ట్, ట్రైనర్ విద్యార్థులకు ప్రతికూల ఆలోచనలను సానుకూలంగా మార్చుకోవడానికి కావల్సిన సలహాలు, సూచనలు అందించారు. అధ్యాపక బృందానికి బోధన సమయంలో విద్యార్థులతో వచ్చే సమస్యలకి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమం స్టూడెంట్స్ వెల్ఫేర్ సెక్షన్ సహకారం తో కౌన్సిలర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ నాగరాజు, అసోసియేట్ డీన్ సైన్సెస్ విఠల్ కౌన్సిలర్స్ నాగలక్ష్మి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుడమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవం



- **ముఖ్య అతిథిగా హాజరైన హీరో సుమన్**
- **విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి: హీరో సుమన్**

**చట్టం, హయత్ నగర్ :** పుడమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవం హయత్ నగర్ లోని ధనుంజయ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. పుడమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ ఆర్. శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ వెంకట్ కొప్పాకు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవానికి ప్రముఖ సినీ నటుడు సుమన్, సినీనటి లక్ష్మీ వర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ..విద్యార్థులు చదువులో రాణిస్తూనే అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ,తల్లిదండ్రుల పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు చదువులో వెనుక పడుతున్నారంటే వాళ్ల ఇంటిలో ఏదైనా సమస్య ఉండి ఉండవచ్చునని,ఇంట్లో ఏమైనా సమస్యలు ఉంటే పిల్లల ముందు ప్రస్తావించకుండా వారు లేనప్పుడు మాట్లాడుకోవాలని సుమన్ సూచించారు. సినీ రంగంలోకి తాను అడుగు పెడతానని ఊహించలేదని ఆ భగవంతుని కృపవలన కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పాత్ర చేసే అదృష్టం దక్కిందన్నారు.నాటి భారత రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మతో కలిసి కూర్చుని సినిమా చూసే ఆ అద్భుత క్షణాలను తానెప్పుడూ మరచిపోలేను అన్నారు.ఈ సందర్భంగా పుడమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సుమన్ చేతుల మీదుగా మొమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి బి. మధుసూదన్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఇసుక అక్రమ రవాణా దారులు

చట్టం రాజంపేట : రాజంపేట మండలంలోని ఎల్లాపూర్ తండా నుంచి అక్రమంగా నిలువ చేసిన ఇసుకను తరలిస్తున్న సమాచారం పై రాజంపేట పోలీస్ స్టేషన్ నందు ఒక టిప్పర్ మరియు ఐదు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి వారందరినీ ఈరోజు ఎమ్మార్వో ఎదుట బైండవరకు హాజరు చేయడం జరిగింది. ఎలాంటి అనుమతులు లేకుండా చట్టం కు వ్యతిరేక మైన కార్యక్రమాలు ఎవరైనా ఇసుక ఎగుమతి దిగుమతి చేసినచో వారి పైన కఠిన చర్యలు తీసుకోబడును అని రాజంపేట ఎస్సై పుష్ప రాజ్ తెలియజేశారు.



## 100%ఇంటి పనులు వసూలు చేయండి

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఇంటి పన్ను వసూలు వంద శాతం పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ, వాణిజ్య పన్ను వసూలు, శానిటేషన్ తదితర అంశాలపై మున్సిపల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాలలో వాణిజ్య, గృహ పన్నుల వసూలును వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సకాలంలో పన్నులు చెల్లించని వారికి చట్ట ప్రకారం రెడ్ నోటీసులు జారీ చేయాలనీ సూచించారు. ఇప్పటివరకు వసూలు చేసిన పన్నులు, బకాయిలకు సంబంధించి మున్సిపాలిటీల వారీగా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా త్వరితగతిన పన్ను వసూలు పూర్తి చేయాలన్నారు. పన్నుల వసూలులో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారస్తులు తప్పనిసరిగా వాణిజ్య లైసెన్సులను పునరుద్ధరించుకునేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ భవన సముదయాలలో వ్యాపారం నిర్వహించుకుంటున్న వ్యాపారస్తుల నుంచి అద్దెలు వసూలు చేయాలన్నారు. బకాయిలు పేరుకుపోయిన దుకాణాలను సీజ్ చేయాలని ఆదేశించారు. శానిటేషన్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని సూచించారు.ఈ సమావేశంలో నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, రాజేష్ కుమార్, జాదవ్ కృష్ణ లు మెప్మా పీడీ సుభాష్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విమానం అత్యవసర ల్యాండింగ్




**చట్టం,శంషాబాద్:** శంషాబాద్ విమానాశ్రయంలో విమానం అత్యవసర ల్యాండింగ్ అయింది. దోహా నుంచి బాంగ్లాదేశ్ వెళుతున్న ఖత్తర్ విమానం శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్ చేశారు. విమానంలో ఒక మహిళ ప్రయాణికురాలికి గుండెపోటు రావడంతో ఎమర్జెన్సీ కోసం విమానం అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు పైలెట్ వెల్లడించారు. అస్వాస్థతకు గురైన మహిళ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

## నేషనల్ హైవే వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ

- **భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం**
- **సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్**



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా లోని నేషనల్ హై వె మరియు వివిధ ప్రాజెక్టుల భూ సేకరణకు సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. బుధవారము కలెక్టర్ చాంబర్ లో సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హై వే తో పాటుగా జిల్లా లోని వివిధ ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోతున్న రైతుల సమ్మతి తో త్వరితగతిన భూ సేకరణ అవార్డు పాస్ చేయాలనీ ఆదేశించారు వివాదములో గల భూములకు సంబంధించి నష్ట పరిహారం ఆయా కోర్టు లలో డిపాజిట్ చేసి భూ సేకరణ ప్రాసెస్ పూర్తి చేసి ఆయా ప్రాజెక్టుల పనులు చేపట్ట వలసిందిగా సంబంధిత అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఇంజనీర్లు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## నడిరోడ్డుపై పెద్ద గుంత ఇబ్బందుల్లో వాహనదారులు ,ప్రజలు



**చట్టం ధర్పల్లి.;** ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై భారీ గుంత పడడంతో వాహనదారులతోపాటు వ్యాపారస్తులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని పాత బస్ స్టేషన్ ,గ్రంథాలయం సమీపంలో ధర్పల్లి గ్రామ ప్రధాన రహదారిపై భారీ గుంట పడి వారం రోజులు కావస్తున్న దాన్ని పట్టించుకునే అధికారులే కరువయ్యారు. దీంతో అదే గుంతలోంచి వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో గుంత మరింత పెద్దదయింది. అయితే గుంత పెద్దది కావడానికి ప్రధాన కారణం రోడ్డు పక్కన ఉండే ఒక భవనానికి సంబంధించిన మురికి నీరు పైపు ఉండటమే. మొదట రోడ్డుపై చిన్న గుంత ఏర్పడింది, దాంతో ఆ గుంత క్రమక్రమంగా వాహనాల రాకపోకలతో పెద్దది కావడంతో లోతుగా మారి దాంట్లో నుంచి మురికి కాలువ పైపు తేలడం అందులోంచి మురికి నీరు ప్రవహిస్తుండడం, వాహనదారులు గుంతతో ఇబ్బంది పడుతుంటే, అందులోంచి ప్రవహించే మురికి నీటితో చుట్టుపక్కల ఉండే వ్యాపారస్తులు ప్రజలు,ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమస్యను ఆర్ అండ్ బి అధికారులు వెంటనే గుర్తించి సంబంధిత వ్యక్తుల చేత గుంతను ను పూడ్చే ఏర్పాట్లు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి...

- **కలెక్టర్..**



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**)ఎల్ఆర్ఎసు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. మంగళవారం సాయంత్రం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని అడ్లూరు శివారులో గల 19వ వార్డులోని సర్వే నెంబర్ 525లో ప్లాట్లను మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూముల క్రమబద్ధీకరణ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు 25 శాతం రాయితీతో డబ్బులు చెల్లిస్తే సదరు ప్లాట్లను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న అర్జీదారులు రాయితీ రుసుమును చెల్లించి క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, టీపీవో గిరిధర్, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ 2025 నూతన క్యాలెండర్లను డిఎస్పి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కొఠారి నర్సింలు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ...ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ బాధితుల పక్షనా నిలబడి న్యాయం కోసం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ టీం బాగ పనిచేయడం మంచి పరిణామమని అన్నారు. పేద ప్రజలకు, యువతకు న్యాయ చట్టాల పైన అవగాహనలు, ఈ ప్రాంతంలో మరిన్ని మంచి సేవలు చేయాలని టీంకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,డి.ఓం ప్రకాష్, మెదక్ జిల్లా బాధ్యులు సంతోష్ రావు పాటిల్, బిసి సంఘం అందోల్ డివిజన్ అధ్యక్షులు రాజశేఖర్, శ్రీనివాస్, అవుటి దత్తు, డిఎస్పి రైటర్ ప్రేమ్ కుమార్ తదితరుల పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# వికలాంగుల పెన్షన్ సమస్యలను పరిశీలించాలి



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** మండలంలోని వివిధ గ్రామాల చెందిన వికలాంగుల సమస్యలు తెలుసుకున్న భారత వికలాంగుల సమితి అధ్యక్షులు భాస్కర్ కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం, దుర్కి, గ్రామంలోని, బుధవారం వికాలాంగుల సమస్యలపై నస్రుల్లాబాద్ మండల్ వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు భాస్కర్, వికలాంగుల పరిస్థితులను వారి యొక్క సమస్యలను వారితో కలిసి సమస్యలను, దుర్కి గ్రామ సెక్రెటరీని వికలాంగుల పరిస్థితులను వారి యొక్క పింఛన్ సమస్యలు పరిష్కరించాలని, గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి సూచించారు, ఈ కార్యక్రమంలో గంగారం రాములు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ కి చిక్కిన మూడవ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్



**కోరుట్ల చట్టం న్యూస్:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం జోగిన్పల్లి శివారులో గత నెల మామిడి తోటలో పేకాట ఆడుతూ ఎనిమిది మంది పట్టుపడగా వారి వద్దనుండి 23,000 నగదు స్వాధీన పరచుకొని కోరుట్ల పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే, ఎనిమిది మంది నిందితుల్లో ఏడుగురి సెల్ ఫోన్లు తిరిగి ఇచ్చేసి బండారు శ్రీనివాస్ సెల్ ఫోన్ మాత్రం ఇవ్వలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు, సెల్ ఫోన్ ఇవ్వడానికి మూడవ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ 5000 డిమాండ్ చేయగా ఏసీబీ అధికారులను ఆశ్రయించానని బండారు శ్రీనివాస్ అన్నారు. ఈరోజు కోరుట్లలో బండారి శ్రీనివాస్ బాధితుని వద్దనుండి కోరుట్ల మూడవ సబ్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య 5000 రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో నిందితుణ్ణి పట్టుకొని కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

# వేద భారతీ ఆధ్వర్యంలో ఘనంగా గంగా హారతి



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర పుణ్య క్షేత్రంలోని గోదావరి ఘాట్ నందు శ్రీ వేద భారతీ పీఠం వ్యవస్థాపకులైన శ్రీశ్రీశ్రీ వేద విద్యా నందగిరి స్వాములవారి ఆధ్వర్యంలో గంగా హారతి ప్రారంభించి నేటికి 2676వ రోజు ప్రతీ రోజు సాయంత్రం 500గంటల నుండి 700గంటల వరకు రుద్రాభిషేకం, హోమం, హనుమాన్ చాలీసా పారాయణం గోదావరి మహాహారతి నిర్వహించబడును. సప్త హారతులలో బాగంగా ఋషి కుమారులు మరియు ఋషి కన్యలచే ఏకహారతి, పంచహారతి, గుగ్గిలహారతి, నక్షత్రహారతి, నాగ హారతి, కుంభ హారతి, వస్త్రం, వింజామర సేవ మరియు గంగా హారతి ఇవ్వడం జరుగుతుంది కావునా, భక్తులందరూ ఇట్టి పుణ్య కార్యక్రమంలో పాల్గొని శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాకాళి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవార్ల అనుగ్రహంతో పాటు గోదావరి మాత వేదమాత కృపా కటాక్షములు పొందగలరు అని నిర్వాహకులు తెలిపారు.

# శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని తొలగించడం బాధాకరం



**చట్టం, ముధోల్ :** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని గిరిజన శక్తి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాథోడ్ రామనాథ్, నిర్మల్ జిల్లా బంజారా జాక్, సామాజిక చైతన్యకరుడు జాదవ్ విశ్వనాథ్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని లోయపల్లి తండాలో గుర్తు తెలియని దుండగులు శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని అన్యాయంగా ధ్వంసం చేయడం సరి కాదన్నారు. అదే స్థలంలో మళ్లీ విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోతే లంబాడీ సమాజం అంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామనిన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవలాల్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమైన విషయమని అన్నారు. లంబాడీ సమాజం ఆత్మగౌరవాన్ని కాపాడేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# చెరువులో కాలుజారి పడి వ్యక్తి మృతి



**చట్టం జుక్కల్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం మమదాబాద్ గ్రామంలో లక్సెట్టి లక్ష్మాన్ తండ్రి గంగారం వయసు 45 సంవత్సరాలు కులం మున్నూరు కాపు వృత్తి వ్యవసాయం ఇతడు ఈరోజు ఉదయం స్నానానికని అదే గ్రామానికి చెందిన చెరువులో దిగగా ప్రమాదవశాత్తు కాలుజారి మృతి చెందడం జరిగింది మృతుడి భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని ఎస్ఐ భువనేశ్వర్ తెలిపారు .మృతుడికి ఒక కుమారుడు ఇద్దరు కూతుర్లు ఉన్నట్టు సమాచారం.

# పథకాల్లో రాయితీలను వినియోగించుకోవాలి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి:** తెలంగాణ టీ ప్రైడ్, టీ పాస్ లో పెట్టుబడి రాయితీలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం కలెక్టరేట్లో జిల్లా పెట్టుబడులపై కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.జిల్లాలో ఇప్పటి వరకు టీజీ ఐపాస్ కింద 1,370 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. 1,327 దరఖాస్తులను ఆయా శాఖల ద్వారా పరిశీలించగా 1128 దరఖాస్తులకు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. టీ ప్రైడ్ పథకం కింద 12 మంది ఎస్సీ లబ్ధిదారులకు . 34,68,551, నలుగురు ఎస్టిలకు 11,59,319 రాయితీ మంజూరు చేశామన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ లాలు నాయక్, ఎల్డీఎం రవికాంత్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏ ఐ తో విద్యాబోధన కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం, మెదక్ ప్రతినిధి :** జిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం పక్కాగా అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం గురించి కలెక్టర్ విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 06 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం అమలు జరుగుతున్నట్లు వివరించారు. తెలుగు, చదవడం, ఇంగ్లీషులో చదవటం మరియు మాట్లాడడం, గణితంలో ఆడిషన్స్, సబ్‌ట్రాక్షన్స్, మల్టిప్లికేషన్, డివిజన్స్ లలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి తప్పొఒప్పులను సరి చేసుకుంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాథమిక పాఠశాలలో అమలు సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందని ఈ స్పందనను దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరం మరిన్ని పాఠశాలల్లో అమలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు. ఫౌండేషన్ లెర్నింగ్ వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు. చిన్నారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని ఈ సందర్భంగ మాట్లాడుతూ అంగన్వాడీలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. అంగన్వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు అధిక సంఖ్యలో ఆటవస్తువులు, బొమ్మలు అందుబాటులో ఉంచాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. అంగన్‌వాడీ చిన్నారుల స్వచ్ఛమైన తాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉండాలన్నారు. అంగన్వాడీ పరిసరాలలో దోమలు వ్యాపించకుండా చెత్తను శుభ్రపరచాలి. చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును నేర్పించాలని చెప్పారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు.చిన్నారుల తల్లి దండ్రులతో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. ఎత్తు, బరువు వివరాలకు సంబంధించిన చిన్నారుల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు




▶ **విజయవంతం చేయాలనిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పిలుపు**

చట్టం, నిర్మల్ ప్రతినిధి : బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డిగ్రీ విద్యార్థినులతో ఇంటరాక్ట్ అయిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఆవశ్యకత తెలీయజేసేందుకై జిల్లాలోని పలువురు డిగ్రీ విద్యార్థినులతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థినుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు ఉన్నత విద్యను చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున జనవరి 22వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు 45 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వివిధ హెల్ప్ లైన్ నంబర్లు 100, 1098,181, 1930 లు, బాల్య వివాహ నిర్మూలన చట్టం2006, బాలికలు, మహిళల హక్కులు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పరిపాలన విధానం, భవిష్యత్తు ప్రణాళిక, మహిళా సాధికారత ,బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యత, తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ నాగలక్ష్మి, మిషన్ శక్తి సమన్వయకర్త సవిత, మిషన్ శక్తి బృంద సభ్యులు, విద్యార్థినులు, అధ్యాపకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి..

▶ **ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్ చట్టం న్యూస్ :**రాజీమార్గమే రాజమార్గం అనే సూత్రాన్ని అనుసరించి, వివాదాలను చక్కదిద్దుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అద్భుతమైన అవకాశం అని జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటనలో అన్నారు. వివాదాలు ఒకసారి ప్రారంభమైతే, జీవితాంతం కొనసాగుతూనే ఉంటాయి. కానీ, వాటిని త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుంటే, శాంతి సాధ్యమవుతుంది. జిల్లాలో వివిధ రకాల రాజీపడదగిన కేసుల్లో ఉన్న కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ, జిల్లా ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచిత న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీన కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తమ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు.

**ఎలాంటి కేసులు రాజీ పడవచ్చు?**

జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని ఎస్పీ పేర్కొన్న కేసులు:

1. యాక్సిడెంట్ కేసులు
2. చీటింగ్ (మోసం) కేసులు
3. కొట్టుకున్న కేసులు
4. వివాహ బంధానికి సంబంధించిన కేసులు
5. చిన్న చిన్న దొంగతనం కేసులు
6. కరోనా సమయంలో నమోదైన కేసులు
7. డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులు)
8. ఇతర రాజీపడదగిన కేసులు

**కోర్టుకు ఎలా హాజరు కావాలి?**

1. మీకు తెలిసిన వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే, వీటిని జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడానికి ఫిర్యాదు దారుడు మరియు నిందితుడు ఇద్దరూ కోర్టుకు హాజరుకావాలి.
2. తమ ఆధార్ కార్డు తీసుకుని, సంబంధిత కోర్ట్ లేదా నిర్ణీత ప్రదేశంలో హాజరు కావాలి.
3. కోర్టులో హాజరైన వెంటనే, రాజీ ప్రక్రియను పూర్తి చేసి, కేసును పూర్తిగా ముగించుకునే అవకాశం ఉంటుంది.

**జాతీయ లోక్ అదాలత్ ద్వారా లాభాలు:**

కేసుల తక్షణ పరిష్కారం సంవత్సరాల తరబడి సాగే న్యాయపరమైన చికాకుల నుంచి విముక్తి
సంఖ్యాబద్ధ (ఫార్మల్) కోర్టు ప్రక్రియ అవసరం లేదు

1. లీగల్ ఫీజు, కోర్టు ఖర్చుల తగ్గింపు
2. సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన శాంతి సాధన మార్గం
3. ప్రతిరోజూ కోర్టుకు తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యను ఒకే రోజు పరిష్కరించుకునే అవకాశం

జాతీయ లోక్ అదాలత్ బాధితులకు మంచి అవకాశం అని ఎస్పీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ తెలియజేసారు. కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శాంతి, న్యాయం పొందాలని సూచించారు.

# నియోజకవర్గం సమీక్ష సమావేశంలో నారాయణరావు పటేల్




**చట్టం, భైంసా :** హైదరాబాద్ పట్టణంలోని గాంధీ భవన్ లో అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశంలో భాగంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అదిలాబాద్ ఉమ్మడి జిల్లా నియోజకవర్గ స్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించగా ముధోల్ నియోజకవర్గం నుండి బోసులే నారాయణరావు పటేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మీనాక్షి నటరాజన్ మంత్రి సీతక్క ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథం, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడుమ బొజ్జు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ గ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల తనిఖీ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;**ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈసారి నిమిషం నిబంధన లేకపోయినా విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. కామారెడ్డి జిల్లాలో మొత్తం 38 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. నిజామాబాద్ జిల్లాలో 57 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ కొనసాగుతోంది.కామారెడ్డిలోని వశిష్ట జూనియర్ కాలేజీలో పరీక్షలను ఏఎస్పీ చైతన్యరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏఎన్ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లను బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షలు జరిపించాలని సూచించారు.

# డిగ్రీ ఫలితాల్లో సాందీపని విద్యార్థుల ప్రతిభ...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;**తెలంగాణ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ 1, 3, 5వ సెమిస్టర్ ఫలితాల్లో సాందీపని డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఎంఎస్టీసీఎస్ సెమిస్టర్ 1లో రిన్షు మెహిన్, ఎన్ఎజెన్సీ సెమిస్టర్ 1 మ్యాదరి స్నేహ 10 ఎసీజీపీఏ సాధించగా అఫీరా మాలిక్ 9.84 ఎసీపీఏ సాధించారు. యూనివర్సిటీ పరిధిలో మొదటి ర్యాంకును సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ హరిస్మరణ్ రెడ్డి, ప్రిన్సిపల్ సాయిబాబు, అకాడమిక్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ అభినందించారు.

# నియోజకవర్గం సమావేశంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** గాంధీ భవన్ లో అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశం. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మీనాక్షి నటరాజన్ మంత్రి సీతక్క ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్ .విశ్వనాథం ఖానాపూర్ శాసనసభ్యులు ఎడమ బొజ్జు, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరవ నియులు భోస్లే నారాయణ్ రావు పటేల్ పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మరియు శంకర్ చేంద్రే మాజీ ఎంపీపీ చంద్రకాంత్, నిర్మల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐనాయకులు జంగం శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి పరీక్ష కేంద్రానికి పంపిన ముధోల్ ఎస్సై




**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ఇంటర్ విద్యార్థి ప్రభుత్వం జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి వెళ్లాల్సి ఉండగా మరో పరీక్ష కేంద్రానికి వెళ్లడంతో ఈ విషయం తెలుసుకొని పరీక్ష సమయం దగ్గర పడడంతో విషయం తెలుసుకున్న ముధోల్ ఎస్సై సంజీవ్ కేంద్రానికి చేరటానికి పరుగులు పెట్టారు. దీన్ని గమనించిన ముధోల్ ఎస్సై సంజువ్ తన పోలీస్ వాహనంలో పరిక్ష కేంద్రానికి విద్యార్థిని చేర్చి పరీక్ష రాసేలా చేశారు .దీంతో ఎస్సై చేసిన మంచి పనికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే... ముధోల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు ఓ విద్యార్థి బుధవారం రాయాల్సింది. అయితే బుధవారం ఉదయం పొరపాటున గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రానికి వెళ్లాడు. తీరా అక్కడ వెళ్లేసరికి పరీక్ష కేంద్రం మార్పును గమనించడంతో వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విద్యార్థి పరుగులు పెట్టారు. ఈ విషయాన్ని గమనించిన విధి నిర్వహణ లో ఉన్న ఎస్సై సంజువ్ వెంటనే విద్యార్థికి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తన పోలీస్ వాహనంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి విద్యార్థిని సకాలంలో తీసుకవచ్చారు. విద్యార్థి కి సరైన సమయంలో పరీక్ష కేంద్రానికి ఎస్సై తీసుకురావడంతో విద్యార్థి పరీక్ష రాయగలిగాడు. దీంతో ఎస్సై కి స్థానిక నాయకులు, పలువురు, అభినందించారు. విధి నిర్వహణతో పాటు విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పోలీస్ వాహనంలో విద్యార్థిని కేంద్రానికి చేరవేసిన ఎస్సై కి పలువురు అభినందనలు తెలిపారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
గురువారం
06.03.2025


# విద్యార్థులతో పోలీసులు సంబంధాన్ని పెంచుకోండి

- **నెలలో ఒకసారి విద్యార్థుల వసతి గృహంలో వస చేయాలి**
- **జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల**

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** మహిళా దినోత్సవం సందర్భంగా సరికొత్త అడుగులతో ముందుకు సాగుతున్న నిర్మల్ జిల్లా పోలీసులు....

మహిళలు, బాలికల భద్రత కోసం పోలీస్ అక్క పేరుతో మరో ముందడుగు వేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల.

జిల్లాలో ప్రతి మాసంలో ఒక్క రోజు ఉమెన్ పిసీ లతో ప్రభుత్వ బాలికల విద్యాసంస్థలు సందర్శన... హాస్టల్స్ లో రాత్రి బస...

ఆరోజు అక్కడే భోజనం, విద్యార్తినుల స్థితిగతులు, సైబర్ క్రైమ్,బ్యాడ్ టచ్, గుడ్ టచ్ తో పాటు భద్రతపై సమీక్ష, విద్యార్థినులకు అవగాహన....




ఇందులో భాగంగా ఈ రోజు సాయత్రం 4 గంటలకు జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆ 18 మంది మహిళా అధికారులతో zoom meeting లను conduct చేసి మహిళ అధికారులకు దిశా నిర్దేశాలు చేసారు.

సైబర్ క్రైమ్, ఇతర వ్యవహారాల్లో ముఖ్యంగా విద్యార్థినులే ఎక్కువగా బాధితుల్యాగా ముందుంటున్నారని, పాఠశాల లోని విద్యార్తుల సమస్యలను నివారించ కలిగే దిశగా నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం పోలీస్ అక్క అనే పేరుతో అడుగులు వేస్తున్నామని, ఒక సరికొత్త ఆలోచన ఒరవడితో,కేవలం అక్కడ ఒక మహిళ ఉంటే మాత్రమే ఆడపిల్లల సమస్య లను దగ్గరుండి అర్థం చేసుకుంటారనే ఉద్దేశం తో రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా జిల్లా లోని 18 పాఠశాలలకు 18 మంది మహిళా కానిస్టేబుల్ లను సంధాన కర్తలుగా నియమించి ఒక్కో పాఠశాలలను ఒక్కో మహిళ కానిస్టేబుల్ దత్తత తీసుకునే విధంగా చేసామని అంతే కాకుండా ఎస్పీ ఎప్పటికపుడు తన స్వీయ పర్యవేక్షణలో జూమ్ మాధ్యమం ద్వారా సమావేశాలను ఏర్పాటు చేసి మహిళ అధికారులకు శిక్షణ ఇచ్చి అక్కడున్న సమస్యలను ఎలా అధిగమించాలి అనే అధ్యయనం చేయడం జరుగుతుందని అన్నారు...

జిల్లా లోని 18 KGVB పాఠశాలలను ఒక్కో మహిళ కానిస్టేబుల్ దత్తత తీసుకొని ప్రతీ వారం ఆ పాఠశాలను సందర్శించి, వారికి సైబర్ నేరాల గురించి, స్త్రీ లకు సంబంధించిన లీగల్ ప్రొవిజన్స్ గురించీ మరియు వారికి కల్పించిన హక్కుల గురించి ఒక అక్క లాగా చాలా కూలంకుషంగా వివరించడం జరుగుతుందన్నారు... అంతేకాకుండా వారికి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ఎలా అధిగమించాలి అని కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్థారన్నారు.. తద్వారా వారిలో ఎంతో మనోధైర్యాన్ని నింపుతారు, ఇలా చేయడం ద్వారా వారికి సమాజం లో ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కొనే సామర్థ్యం పెంపొందుతుంది ముఖ్యంగా వారి భద్రత కు సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు అంతే కాకుండా నెలలో విద్యార్థుల తో పాటు కలసి భోజనం చేసి ఒకరాత్రి అక్కడే విద్యార్థులతో పాటే నిద్రించి అక్కడ ఉన్న సమస్యల్ని దగ్గరుండి తెలుసుకుని వారితో కలిసి మెలిసి ఉంటూ వారితో మమేకమై ఎప్పటి కప్పుడు వారి సాధక బాధకాలను తెలుసుకుంటూ వారి భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తారు ఏ చిన్న సమస్య ఎదురైన ఎస్పీ దృష్టికి తీసుకు రావడం జరుగుతుందని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించె దిశగా అడుగులు వేస్తామని అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ జానకి ఒక ప్రకటనలో తెలిపారు... ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి ఏఎస్పీలు అవినాష్ కుమార్ ఐపీఎస్, రాజేష్ మీనా ఐపీఎస్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

కేజీ వి బియొక్క డబ్ల్యూపిసి ఇంచార్జ్లు కు సంబంధించి సూచనలు చేశారు.

మిషన్: కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ) పాఠశాలల్లోని బాలికల భద్రత, భద్రత మరియు శ్రేయస్సును క్రమబద్ధమైన పరస్పర చర్యలు మరియు కేటాయించిన మహిళా కానిస్టేబుళ్ల పర్యవేక్షణ ద్వారా నిర్ధారించడం.

సందర్శనల ఫ్రీక్వెన్సీ: లేడీ కానిస్టేబుళ్లు తమకు కేటాయించిన KGBV పాఠశాలకు నెలకు కనీసం ఒకసారైనా సందర్శిస్తారు.

సందర్శనల సమయంలో కార్యకలాపాలు: విద్యార్థులతో పరస్పర చర్య బాలికల ఆందోళనలు, మనోవేదనలు మరియు వేధింపులు లేదా భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలను అర్థం చేసుకోవడానికి వారితో ఓపెన్ ఫోరమ్ లేదా ఒకరితో ఒకరు పరస్పర చర్చలు నిర్వహించండి. ప్రత్యేకించి ప్రారంభ సందర్శనల సమయంలో విశ్వాసం మరియు బహిరంగ సంభాషణలు వంటి విశ్వాసాన్ని పెంపొందించే కార్యకలాపాలలో పాల్గొనండి.

డ్రైవింగ్ ఓవర్నైట్ బస: కమ్యూనిటీ యొక్క భావాన్ని పెంపొందించడానికి మరియు జీవన మరియు భోజన పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించడానికి లేడీ కానిస్టేబుల్స్ విద్యార్థులతో డిన్నర్ చేస్తారు. రాత్రిపూట భద్రతా చర్యలు మరియు మొత్తం పర్యావరణాన్ని అంచనా వేయడానికి పాఠశాల ప్రాంగణంలో రాత్రిపూట బస చేయాలి.

సంప్రదింపు సమాచార మార్పిడి: పాఠశాల వార్డెన్ మరియు హాస్టల్ ఇన్చార్జ్ యొక్క సంప్రదింపు వివరాలను పొందండి మరియు సాధారణ నవీకరణలు మరియు అత్యవసర పరిస్థితుల కోసం కమ్యూనికేషన్ లైను ఏర్పాటు చేయండి.

అమ్మాయి విద్యార్థులకు వారి స్వంత సంప్రదింపు సంబర్లను అందించండి. వారు సంక్షోభ సమయాల్లో నేరుగా చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది.

డాక్యుమెంటేషన్ మరియు రిపోర్డింగ్: పరస్పర చర్యల ఫోటోలు మరియు వీడియోలను క్యాప్సర్ చేయండి. భోజనం మరియు సందర్శన సమయంలో ఇతర ముఖ్యమైన కార్యకలాపాలు. ఈ విజువల్స్ ని వెంటనే నియమించబడిన వాట్సాప్ గ్రూపులలో షేర్ చేయండి.

వృత్తిపరమైన ప్రవర్తన పరస్పర చర్యల సమయంలో మరియు పాఠశాల ప్రాంగణంలో ఉన్నప్పుడు అత్యున్నత స్థాయి వృత్తి నైపుణ్యాన్ని నిర్వహించండి. తగిన దుస్తులు ధరించండి మరియు పాఠశాల వాతావరణానికి గౌరవప్రదంగా మరియు విద్యార్థుల అవసరాలకు సున్నితంగా వ్యవహరించండి

ఇష్యూ ఎస్కలేషన్: విద్యార్థులు లేవనెత్తిన ఏదైనా తీవ్రమైన సమస్యలు లేదా ఆందోళనలు లేదా కానిస్టేబుళ్లు గమనించినట్లయితే వెంటనే డాక్యుమెంట్ చేసి సీనియర్ అధికారులకు నివేదించాలి.

ఫాలోఆప్ చర్యలు: ప్రతి సందర్శన తర్వాత చేసిన పరిశీలనలు, సేకరించిన సమాచారం మరియు సిఫార్సు చేసిన ఏవైనా తదుపరి చర్యలను వివరించే సంక్షిప్త నివేదికను సిద్ధం చేయండి.

**గమనిక: ప్రారంభ సందర్శన కోసం ప్రత్యేక సూచనలు**

SHO (స్టేషన్ హౌస్ ఆఫీసర్) విద్యార్థులు మరియు హాస్టల్ ఇన్చార్జ్లతో ప్రారంభ ఇంటరాక్షన్ నెషన్ పర్యవేక్షించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి సంబంధిత మహిళా కానిస్టేబుల్ తో పాటు ఉంటారు. పాఠశాల అధికారులు విద్యార్థులతో సత్సంబంధాన్ని ఏర్పరచుకోవడంపై దృష్టి పెట్టండి, భవిష్యత్ సందర్శనలకు ఒక ఉదాహరణగా ఉంది అని పేర్కొన్నారు

## రైతు రుణమాఫీ కాలేదు ,రైతు బంధు రాలేదు

- **మెదక్ జిల్లా శివ్వంపేట నిరుపేద రైతు ఆవేదన**



**చట్టం న్యూస్ , శివ్వంపేట :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తనకు ఇప్పటివరకు రైతు రుణమాఫీ కాలేదని ,నాలుగు విడతల్లో రైతుబంధు కూడా రాలేదని మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన నిరుపేద రైతు జంగం సురేష్ ,బుధవారం నాడు మాట్లాడుతూ అన్నారు. మండల పరిధిలోని చెంది శివారులోని 319 ,320 ,321 ,సర్వే నెంబర్ల లో గల తన కు, వ్యవసాయ సాగు భూమి ఒక ఎకరా ,రెండు గుంటల భూమి ఉందని ఆయన తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు యధావిధిగా వచ్చిందన్నారు .రాష్ట్ర ప్రభుత్వం మారిన తర్వాత ఎన్నికల సమయంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని రైతు జంగం సురేష్ గుర్తుచేశారు. తాను స్థానికంగా ఉన్న కోఆపరేటివ్ బ్యాంకులో 2020 సంవత్సరంలో 3 8 వేల రూపాయ లు, క్రాప్ లోను తీసుకోవడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీ కాకపోవడంతో వడ్డీతో సహా ఇప్పటివరకు 53000 అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నాలుగు విడుదలుగా రుణమాఫీ చేసినప్పటికీ తనకు మాత్రం కాలేదన్నారు . నేను ఎన్నిసార్లు వ్యవసాయ శాఖ అధికారులు చుట్టూ తిరిగిన నో డాటా, అని వస్తుందని అంటున్నారని ఆయన తెలిపారు .బ్యాంకు అధికారులు కలిస్తే మేము ఏమీ చేయలేము అని ,వచ్చినప్పుడు మీకు చెబుతాము అంటూ చేతులు దులుపుకుంటున్నట్లు సురేష్ అంటున్నారు .తన కు ,రుణమాఫీ కాకపోవడానికి కారణం తెలిపా లని, వ్యవసాయ శాఖ అధికారులను, కోరుతున్న పట్టించుకోవడంలేదని జంగం సురేష్ ఆవేదన వ్యక్తం చేస్తూ మీడియాకు తెలిపారు.

## సదరం కార్డుల జారీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించండి

- **కలెక్టర్ అభిలాష అభినవ్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రత్యేక వైకల్య గుర్తింపు (సదరం) కార్డుల జారీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు మీసేవలతో పాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, స్లాట్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా మెసేజ్ ల ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రక్రియను ఈ నెల నుంచే అమల్లోకి తీసుకురావడం జరిగిందని, 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి ( యూనిక్ డిజేబిలిటీ ఐడి ) కార్డును పొందవచ్చని ఆమె తెలిపారు. సదరం కార్డును పోస్టల్ ద్వారా సంబంధిత వ్యక్తులకు చేరవేయడం జరుగుతుందన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, వారికి ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు జారీ చేసే క్రమంలో వైద్య బృందానికి అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గోపాల్, సునీల్, సురేష్, డిపిఎం శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబనికి ఇందిరమ్మ ఇల్లు



- **ఇందిరమ్మ మోడల్ ఇల్లును జనం తిరిగే ప్రదేశంలో నిర్మించాలి**
- **ప్రభుత్వ ప్రతిష్టతకు భంగం కలిగించద్దు**
- **చిన్నకోడూరు తహసీల్దార్, ఎంపీడీఓ లకు వినతి పత్రం**
- **మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా చిన్నకోడూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మిస్తున్న ప్రదేశాన్ని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మండల కార్యకర్తలతో కలిసి సందర్శించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ మాడల్ ఇల్లును ఏం ఆర్ ఓ ఆఫీస్ ప్రాంగణం లో వున్నా వున్నా ఐకేపీ భవనము పక్కన ఇరుకుగా వున్నా ప్రదేశం లో తూ తూ మంత్రంగా నిర్మించి చేతులు దులుపుకొని ప్రభుత్వనికి చెడ్డపేరు తీసుకురావద్దని అధికారులకు తెలియజేసారు అంతేకాకుండా అట్టి ఇరుకుగా వున్నా ప్రదేశం లో నిర్మాణం చేపట్టవద్దని వెంటనే జనం తిరిగే ప్రదేశం లో ఏం ఆర్ ఓ ఆఫీస్ రోడ్డు పక్కన విశాలంగా వున్నా ప్రభుత్వ భూమి లో నిర్మాణం చేపట్టాలని అందుకోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని తహసీల్దార్ హరీ కిరణ్ కి మరియు నిర్మణం సక్రమంగా జరిగేలా చూడలని ఎంపీడీఓ జనర్దన్ కు వినతిపత్రం అందజేశరు. కార్యక్రమం లో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల కన్వినర్ కొమ్ము ప్రశాంత్, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి భూపతి రెడ్డి, ఫిషెర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, నాయకులు నముండ్ల వినోద్, జక్కుల నాగరాజు, పెరబోయిన కనకరాజు, కొమ్ము ఎల్లయ్య, ఇరుమల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కాలనికి కామ్రేడ్ విఠల్ రెడ్డి పేరు...




- **విఠల్ రెడ్డి సేవలు ఎంతో గొప్పవి.**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఖాలేఖ్.**


**చట్టం శివ్వంపేట :** మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కుల గ్రామపంచాయతీలోని కొత్త కాలనికి కమ్యూనిస్ట్ యోధుడు దివంగత నర్సాపూర్ ఎమ్మెల్యే కామ్రేడ్ చిలుముల విఠల్ రెడ్డి పేరున నామకరణం చేశారు.కమ్యూనిస్ట్ కంచుకోటగా ఉన్న నర్సాపూర్ తాలూకా నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన కామ్రేడ్ విఠల్ రెడ్డి ప్రభుత్వం తరుపున 1992లో పేద ప్రజలకు చిన్నగొట్టిముక్కుల చౌరస్తాలో గోమారం వెళ్లే మార్గంలో కొత్తగా ఒక కాలనీని ఏర్పాటు చేయించడం జరిగినది. స్వర్గీయ కామ్రేడ్ విఠల్ రెడ్డిపై ఉన్న ప్రేమభిమానంతో చిన్నగొట్టిముక్కుల కొత్త కాలనీకి కామ్రేడ్ విఠల్ రెడ్డి పేరును నామకరణం చేస్తూ సిపిఐ జిల్లా కార్యదర్శి ఖాలేఖ్ చేతులమీదుగా బుధవారం ప్రారంభించారు. ఈసందర్బంగా ఖాలేఖ్ మాట్లాడుతూ అగ్రవర్ణాల కుటుంబంలో పుట్టినప్పటికి కూడ ప్రజల కష్టసుఖాలు తెలిసిన కమ్యూనిస్ట్ యోధుడుగా, ఎమ్మెల్యేగా ప్రతినిత్యం పేద ప్రజల కోసం పరితపించిన గొప్ప నాయకుడు చిలుముల విఠల్ రెడ్డి మరణించి ఎన్నో సంవత్సరాలు గడచిన గాని ఆయనను, ఎమ్మెల్యేగా చేసిన సేవలను ప్రజలు మరచిపోలేకపోతున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బిక్షపతి రావు,లక్ష్మణ్, రాములు,ప్రహ్లాద చారి,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలి..



**చట్టం కొల్చారం :** కుల్చారం మండలంలో బుధవారం మండల స్పెషల్ ఆఫీసర్ ,జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ రాధా కిషన్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని టీజీ డబ్ల్యూ ఆర్ ఐ ఈ ఎస్ పాఠశాల కేజీబీవీ పాఠశాల మరియు కుల్చారం బీసీ హాస్టల్ మరియు ఎస్సీ హాస్టల్ రంగంపేట విద్యార్థినీ విద్యార్థులను వారి సమస్యలుఅడిగితెలుసుకున్నారు .ఈ సందర్భంగా డి ఈ ఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని తరగతి గదులు విద్యార్థులకు ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉండలన్నారు. పాఠశాల హాస్టల్ పరిసరాలలో దోమలు వ్యాపించకుండా చెత్తను శుభ్రపరచాలి.అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు.రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రావు, సి ఆర్ పి సాయికుమార్, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పని ప్రదేశాన్ని సందర్శించిన జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు



**చట్టం :శంకరపట్నం :** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం అందాలపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కార్మికుల సమస్యలను ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికులకు 200 రోజులు పని దినాలు, రోజు కూలి 600 రూపాయలు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో తాగునీటి సౌకర్యం, మెడికల్ కిట్ వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో పని కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## బాసర గోదారి వద్ద ప్రమాదవశాత్తు ఒకరు మృతి



**చట్టం, బాసర :** పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్ర సమీపాన పుణ్య నది బాసర గోదావరి నది వద్ద విశాదం. బుధవారం చోటు చేసుకుంది ఈ సందర్భంగా బంధువులు బాసర ఎస్సై గణేష్ వివరాల ప్రకారం బాసర మండలం బీదరెల్లి గ్రామానికి చెందిన డోన్ గాలే మారుతి (34) పుణ్య నది గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి పడి మృతి. చెందాడు ఇటీవలనే కుటుంబ సభ్యులతో కలసి ప్రయాగ్ రాజ్ తో పాటు ఇతర పుణ్య క్షేత్రాలను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో బాసర గోదావరి నది లో ఘటన. ఇలాంటి దుర్ఘటన జరగడంతో కుటుంబ సభ్యులు తమ కుమారుని వార్త విని జీర్ణించుకోలేకపోయారు.బీదరెల్లిలో అలుముకున్న విశాద ఛాయలు.. ఈ నేపథ్యంలో బాసర ఎస్సై గణేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు

## తీన్మార్ మల్లన్న పై సస్పెన్షన్ వేటును ఎత్తివేయాలి

- **జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు గురు ప్రసాద్**



**చట్టం, ముథోల్ :** కాంగ్రెస్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులను కాకుండా రెడ్డి సామాజిక వర్గానికి అగ్రకులాల వర్గానికి చెందినటువంటి వారిని విడిచి పెట్టి కేవలం బీసీ వర్గానికి చెందినటువంటి తీన్మార్ మల్లన్న పై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీకి తెలియజేస్తున్నానని, తెలంగాణలో కులదరణ చేపడతామని కామారెడ్డిలో డిక్లరేషన్లు ప్రకటించారు దాన్ని చేస్తూ జ్ఞాపకం చేస్తున్నటువంటి బీసీలకు కొట్లాడుతున్నటువంటి తీన్మార్ మల్లన్న సస్పెండ్ చేయడం చాలా బాధాకరమైన విషయం బీసీల పైన మీకు ఇంత చిన్నచూపు ఉందో అర్థం అవుతుంది కావున ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్న పై సస్పెన్షన్ వేటు తీసివేయాలని ఖండిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నాం నిర్మల్ జిల్లా జాతీయ బీసీ, యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి కే గురు ప్రసాద్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కాకతీయలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు...





**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** స్థానిక సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. బిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రెటరి (బడ్జెట్ స్కూల్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) జగ్గు మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులె ఉపాధ్యాయులైన వేళ...విద్యార్థుల్లో పది కాలాలపాటు గుర్తుకు వచ్చేవిధంగా ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుడు భావిభారత సమాజ నిర్మాత అని కొనియాడారు.విద్యార్థి జీవితం తరగతి గదిలో నిర్మితమై ఉంటుందన్నారు. ఇలాంటి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన విద్యార్థులందరూ భవిష్యత్తులో వారు సమాజ సేవకై అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు విద్యాశాఖ మంత్రి గా అక్షిక, పాఠశాల ప్రిన్సిపాల్ గా మహన్య, డీఈవోగా విష్ణుప్రియ, ఏం ఇ ఓ గా శ్రీనిధి, కరస్పాండెంట్ గా సుహన్సిప,వ్యవహరించారు. అనంతరం ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులను అందించారు. విద్యార్థులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సాధక బాధకాలను ఈరోజు తెలుసుకున్నామన్నారు. కాబట్టి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరా స్వామి బ్రహ్మోత్స వాళ ఆహ్వాన పత్రిక ను అందచేసిన కమిటీ...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ఈ రోజు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఈ నెల 8 నుండి 12 వ రోజు వరకు జరుగుతున్న పాత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిధిగా రావాలని కోరుతూ సిద్దిపేట నియోజక వర్గ ఇంచార్జి పూజల హరికృష్ణని ఆహ్వానించిన పాత వెంకటరశ్వర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ మంకాల నవీన్, కమిటీ సభ్యులు చింత రాజేంద్ర ప్రసాద్, పుల్లూరి శివ, సఖిలం రవి, మురం శెట్టి సంతోష్, మంకాల సంతోష్, వీరేశం, తదితరులు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, దాస అంజన్న, డీసీసీ ప్రధాన కార్యదర్శి షాబుద్దీన్, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం.. భారీగా ఆస్తి నష్టం



**చట్టం వాంకిడి :** మండలంలోని బంబార గ్రామ పంచాయితీ బారేగూడలో మంగళ వారం రాత్రి గ్రామానికి చెందిన వాడై దేవాజీ ఇల్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యింది. ఫైర్ ఇంజన్ ఘటన స్థలానికి చేరుకొనే లోపు ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యింది. పత్తి పంట అమ్మిన డబ్బులు , నగలు, నిత్యావసర సరుకులు మంటల్లో కాలిపోయాయని, కట్టు బట్టలతో రోడ్డుపై పడ్డామని బాధితుడు దేవాజీ దంపతులు పేర్కొన్నారు.ఘటన విషయం తెలుసుకున్న ఆర్ఐ మాజీద్ఘటన స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదం గురించి బాధ్యత కుటుంబాన్ని అడిగి తెలుసుకుని పంచనామా నిర్వహించారు. దాదాపు రూ. 21 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని వివరించారు. ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ ఐ మాట్లాడుతూ జరిగిన సంఘటన పర్యవేక్షణ పంచనామా విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానన్నారు.

## రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో బిచ్కుంద డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**చట్టం బిచ్కుంద :** రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలలో కామారెడ్డి జిల్లా బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలను నిర్వహిస్తుంది.ఇందులో భాగంగా ఎకనామిక్స్ విభాగం లో సోషియో ఎకానమీ కండిషన్ ఆఫ్ బీడీ వర్కర్స్ ఎట్ బిచ్కుంద మండల్, చరిత్ర విభాగంలో కౌలాస్ పోర్ట్ హిస్టారికల్ మార్వెల్ అనే అంశాన్ని ఎంపిక చేసి పోటీలను నిర్వహించింది. హైదరాబాదులోని ఇందిర ప్రియదర్శిని నాంపల్లి కళాశాలలో నిర్వహించిన ప్రదర్శనలో కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబరిచారు.కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ జి .యాదగిరి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె అశోక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో ఇంటర్ పరీక్షలకు 8,863 మంది విద్యార్థుల హాజరు



**చట్టం కామారెడ్డి :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా, మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్అన్నారు. బుధవారం నుంచి ప్రారంభమయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్ లలో మొదటి రోజు మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగాయి.పరీక్షలో 9,230 మంది విద్యార్థులకు గాను 8863 మంది విద్యార్థులు హాజరయ్యారని, 347 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్‌లో 7,786 మందికి గాను 7, 555 మంది హాజరయ్యారని వివరించారు. 231 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఒకేషనల్ గ్రూప్ లో 1,444 మంది విద్యార్థులకు గాను 1,308 మంది హాజరు కాగా, 116 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలకు పంపించే సమయంలో ప్రతీ విద్యార్థిని తప్పనిసరిగా పరిశీలించి పంపించాలని తెలిపారు. గడియారాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ కూడా అనుమతించ కూడదని తెలిపారు. అనధికార వ్యక్తులను లోనికి పంపించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి షేక్ సలాం, తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ సిటీలో నిషేధిత ఈసిగరెట్ల పట్టివేత..



**చట్టం చార్మినార్, :** నిషేధిత ఈ సిగరెట్ అమ్మకాలను గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్న ఓ వ్యక్తిని సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ అదనపు డిసిపి అందే శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. కాలపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే వికారుద్దీన్ అలియాస్ మహమ్మద్ (28) హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చెందిన తన బాల్య స్నేహితుడు గోయల్‌తో కలిసి నిషేధిత ఈ సిగరెట్ అమ్మకాలను చేపడుతున్నాడు.నికోటిన్ డెలివరీ సిస్టమ్స్ వంటి వివిధ బ్రాండ్‌లతో పాటు ఎల్ఫ్‌బార్ 6000 పఫ్‌లు, ఎల్ఫ్‌బార్ 20000 పఫ్‌లు, ఆలివ్‌బార్ 15000 పఫ్‌లు, ఎల్ఫ్‌బార్ 30000 పఫ్‌లు, ఐజెట్ 10000 పఫ్స్ నిషేధిత విక్రయాలు చేస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో నిందితుని ఇంటిపై దాడి చేసి ఈ సిగరెట్ అమ్మకాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఢిల్లీకి చెందిన రాహుల్ అనే వ్యక్తి నుండి ఈకార్ట్ కొరియర్ సర్వీస్ ద్వారా నిషేధించబడిన ఈసిగరెట్‌లను కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించామని శ్రీనివాసరావు తెలిపారు.అధిక ధరలకు వినియోగదారులకు విక్రయించి, అక్రమంగా భారీ లాభాలను పొందుతున్నాడని తెలిపారు. గోయల్‌తో పాటు ఈ సిగరెట్లు సరఫరా చేసిన రాహుల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం కాలపత్తర్ పోలీసులకు అప్పగించామని తెలిపారు. ఈ దాడుల్లో సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదాబాబు, ఎస్ఐ ఎం. మధు, ఎస్‌కే కవియుద్దీన్, పి. సాయిరామ్ తోపాటు కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రయాణికులకు శుభవార్త.. హోలీ పండుగకు ప్రత్యేక రైళ్లు




**చట్టం ;**దేశవ్యాప్తంగా హోలీ పండుగ ను ఘనంగా జరుపుకుంటారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఎంతో సంతోషంగా ఈ పండుగ చేసుకుంటారు. ఈ పండుగ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే (South Central Railway) శాఖ అధికారులు ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పారు. పండుగకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే ఏయే రూట్లలో ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి కాజీపేట మీదుగా ఢిల్లీ హజరత్ నిజాముద్దీన్‌కు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. ఈ నెల 6 నుంచి 18 వరకు ఈ స్పెషల్ ట్రైన్స్ నడవనున్నాయి. 07707 నెంబర్ రైలు ఈ నెల 6, 12, 16 తేదీల్లో చర్లపల్లిలో రాత్రి 8.45 గంటలకు బయలుదేరి నిజాముద్దీన్‌కు 8, 14, 18 తేదీల్లో తెల్లవారుజామున 1.30 గంటలకు చేరుకుంటుంది. ఈ నెల 8, 14, 18 తేదీల్లో 07708 నెంబర్ రైలు హజరత్ నిజాముద్దీన్‌లో తెల్లవారుజామున 3.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది.కాజీపేట, రామగుండం, మంచిర్యాల జిల్లా, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, చంద్రపూర్, నాగపూర్, రాణి కమలపాటి, బీనా, ఝూన్సీ, అగ్రకాంట్, పాల్వాల్ రైల్వే స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. ఈ ట్రైన్‌లలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ స్లీపర్ బోగీలు ఉంటాయి. ప్రయాణికులు www.irctc.co.in వెబ్‌సైట్‌కు వెళ్లి టికెట్ బుక్ చేసుకోవచ్చు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

## భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితి రేవంత్ సర్కార్‌ది : కేటీఆర్



**చట్టం హైదరాబాద్ :** భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ. 30 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను అడ్డికిపావుశేరు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం అన్నారు.రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్, ఊసరవెల్లి కంటే వేగంగా మాట మార్చారని కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసీ కూల్చివేతల వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందన్నారు.

**అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం..**

తమ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామని కేటీఆర్ చెప్పారు. 70 లక్షల రైతులకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరురంగారెడ్డి, సీతారామ సాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించామన్నారు కేటీఆర్.

**కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు..**

బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేస్తోందని గతంలో అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుంచి అప్పు చేయడాన్నే పరమావధిగా పెట్టుకున్నారని కేటీఆర్ విమర్శించారు. కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పైసలతో తెలంగాణ ప్రజలకు చేసిన ఒక్క మంచి పనినైనా చూపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ఎగ్గొట్టి, విద్యుత్ కోతలు విధించి, గురుకులాలను నిర్వీర్యం చేసి, కాళేశ్వరం, పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టులను పడావు పెట్టి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన రాహిత్యంతో శ్రీశైలం సొరంగాన్ని కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం రేవంత్‌ది అని మండిపడ్డారు.

**లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు..**

లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు. ఒక్క పథకం అమలు చేసింది లేదన్నారు. గల్లీలో గాలిమాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ఢిల్లీకి మాత్రం ధనం మూటలు మోయడాన్నే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ ప్రగతిని కేవలం 15 నెలల కాలంలోనే తిరోగమనం బాట పట్టించిన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు వేసి.. నేడు అందినకాడికి అప్పులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత.. తెలంగాణ నుంచి మరో కంపెనీ ఔట్..!



**చట్టం ;**రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కారు అసమర్థత కారణంగా మరో కంపెనీ తెలంగాణ నుంచి తరలిపోతున్నది. దీన్ని తెలంగాణ పారిశ్రామిక వృద్ధికి మరో ఎదురుదెబ్బగా చెప్పవచ్చు. 'ప్రీమియర్ ఎనర్జీస్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ తన 4 GW సోలార్ PV TOPCon సెల్ తయారీ కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లాలోని సీతారాంపూర్ ఇండస్ట్రియల్ పార్క్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరులోని నాయుడుపేట పారిశ్రామిక పార్కుకు మార్చాలని నిర్ణయించినట్లు తెలిసింది.గత సంవత్సరం తెలంగాణలో 4 GW సెల్ సౌకర్యం, 4 GW మాడ్యూల్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతిపాదించింది. భవన నిర్మాణ అనుమతుల కోసం కూడా దరఖాస్తు చేసింది. అయితే ఇప్పుడు దానికి బదులు కంపెనీ ఏపీని ఎంచుకున్నట్లు తెలిసింది. ఇది తెలంగాణ నుంచి వ్యాపారాలు మకాం మార్చే ధోరణిని సూచిస్తోంది. ఇంతకుముందు కార్నింగ్ ఇంటర్నేషనల్ కార్పొరేషన్ తన యూనిట్‌ను తెలంగాణ నుంచి తమిళనాడుకు మార్చగా.. కేన్స్ సెమికాన్ తన చిప్ అసెంబ్లీ యూనిట్‌ను గుజరాత్‌కు మార్చింది. ప్రధాన కంపెనీల వలసలు రాష్ట్రంలో తగ్గుతున్న పెట్టుబడి వాతావరణాన్ని తెలియజేస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. పరిశ్రమలు ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు మారుతున్న నేపథ్యంలో.. తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న పెట్టుబడి వాతావరణాన్ని కొనసాగించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. BRS పాలనలో (20142023) తెలంగాణ వేగవంతమైన పారిశ్రామిక వృద్ధిని సాధించింది. TGiPASS కింద 25,146 పరిశ్రమలు స్థాపించబడ్డాయి. ఆ కంపెనీల ద్వారా రూ.2.85 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 18.3 లక్షల ఉద్యోగాల సృష్టి జరిగింది.ఇంతకుముందు రాష్ట్రం ప్రతి నెలా పారిశ్రామిక, తయారీ రంగాలలో స్థిరంగా 23 ప్రధాన పెట్టుబడులను ఆకర్షించింది. 2023 24లోనే 2,672 పరిశ్రమల ద్వారా రూ.28,135 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 84,901 ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. డిసెంబర్ 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి 1,901 యూనిట్లకు అనుమతులు లభించాయి. రూ.12,626 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. కేవలం 49,384 ఉద్యోగాలు వచ్చాయి. పెట్టుబడుల వేగం గణనీయంగా తగ్గింది. రూ.9,646 కోట్ల విలువైన 882 యూనిట్లకు అనుమతులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ.. ఈ ఏడాది మొత్తం పెట్టుబడులు గత గణాంకాల కంటే తగ్గుతాయని అంచనాలు వెలువడుతున్నాయి.

## తెలంగాణలో రాత్రిపూట తగ్గనున్న ఉష్ణోగ్రతలు.. రాబోయే 48 గంటలు కూల్ వెదర్



**చట్టం హైదరాబాద్:** తెలంగాణలో మధ్యాహ్నం పూట ఎండలు చంపేస్తున్నాయి. అయితే రాబోయే 48 గంటలకు చెందిన ఓ గుడ్‌న్యూస్ వినిపించింది. రాబోయే రెండు రోజులు తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు వాతావరణశాఖ నిపుణుడు టీ బాలాజీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. దీంతో రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశమనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల, పెద్దపల్లి, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాలు కాస్త కూల్‌గా మారనున్నాయి. ఆ జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు పేర్కొన్నారు. రాత్రితో పాటు తెల్లవారుజామున కూడా టెంపరేచర్లు కూల్‌గా ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం వేళ యధావిధిగా ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. కొంత వరకు హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు.హైదరాబాద్ నగర ప్రజలకు కూడా కొంత గుడ్‌న్యూస్ చెప్పారు. ఇవాళ్టి రాత్రి నుంచి హైదరాబాద్‌లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు తెలిపారు. అయితే నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో హీట్ ఉన్నా.. ఉదయం పూట మాత్రం టెంపరేచర్లు తగ్గనున్నట్లు వెల్లడించారు. ఇక నగర శివార ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు చెప్పారు. ఉత్తర భారతం నుంచి అకస్మాత్తుగా వీస్తున్న చలి గాలుల వల్ల ఈ మార్పు ఉంటుందన్నారు. ఉత్తర తెలంగాణ దిశగా ఆ శీతల గాలులు వీస్తున్నట్లు చెప్పారు. మార్చి 6, 7 తేదీల్లో.. ఉదయం ఉష్ణోగ్రతలు 10 నుంచి 12 డిగ్రీల మధ్య ఉండనున్నాయి. ఇక మధ్యాహ్నం మాత్రం 35 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ ఉండనున్నది.మార్చి 5, 7 తేదీల్లో హైదరాబాద్‌తో పాటు దక్షిణ తెలంగాణ జిల్లాల్లో హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు. ఉదయం పూట 14 నుంచి 15 డిగ్రీల టెంపరేచర్ ఉండనున్నది. ఇక మార్చి 9వ తేదీ తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు మండనున్నాయి.

## జమ్ముకశ్మీర్‌లో భారీ హిమపాతం.. ఒళ్లు గగుర్పొడిచే దృశ్యం..


**చట్టం ;**ఇవాళ జమ్ముకశ్మీర్ లోని సోన్‌మార్గ్ లో భారీ హిమపాతం సంభవించింది. ఈ హిమపాతానికి సంబంధించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. భారీ ఎత్తున మంచు ఎగిసి దూసుకొస్తున్న దృశ్యాలు ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. హిమపాతం సందర్భంగా అక్కడే ఉన్న పలువురు పరుగులు తీసిన దృశ్యాలు వీడియోలో కనిపిస్తున్నాయి. కింది వీడియోలో ఆ దృశ్యాలను చూడవచ్చు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఇటీవల ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా మనా గ్రామం వద్ద కూడా భారీ హిమపాతం సంభవించింది. దాంతో అక్కడ పనిచేస్తున్న కార్మికుల్లో 55 మంది మంచు కింద చిక్కుకుపోయారు. వారిలో 47 మందిని రెస్క్యూ టీమ్స్ రక్షించాయి. మిగతా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రతి ఏడాది శీతాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో మంచు చరియలు విరిగిపడుతుంటాయి. ఈ చరియలు 5 సెకన్ల కాలంలోనే గంటకు 80 మైళ్ల వేగంతో కిందకు జారుతాయి.

## డిమాండ్ చేసినంత డబ్బులు ఇవ్వనందుకు.. రెస్టారెంట్‌పై హిజ్రాల దాడి




**చట్టం మాదాపూర్:** నూతనంగా ప్రారంభం చేసే వ్యాపార సముదాయాలు, గృహాలు, ఇతర శుభ కార్యాలు జరిగే చోటుకు హిజ్రాలు వచ్చి డబ్బులు డిమాండ్ చేస్తుంటారు. ఎవరికి తోచినంత వారు ఇచ్చి హిజ్రాలను అక్కడ్నుంచి పంపించేస్తుంటారు. అయితే త్వరలోనే వచ్చే హోలీ పండుగను దృష్టిలో ఉంచుకుని ఓ రెస్టారెంట్ వద్దకు వెళ్లిన హిజ్రాలు డబ్బులు డిమాండ్ చేశారు. వారు డిమాండ్ చేసినంత డబ్బు ఇచ్చేందుకు రెస్టారెంట్ యాజమాన్యం నిరాకరించింది. దీంతో ఆగ్రహంతో హిజ్రాలు.. రెస్టారెంట్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన మాదాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్‌లోని తాజా కిచెన్ రెస్టారెంట్‌లో ఈ నెల 4 వ తేదీన సాయంత్రం 7 గంటల సమయంలో ముగ్గురు హిజ్రాలు తాజా కిచెన్ వద్దకు వచ్చి హోలీ పండగ వస్తుందని డబ్బులు అడిగారు. దీంతో రెస్టారెంట్ యాజమాని కస్టమర్స్ ఉన్నారని 10 నిమిషాలు ఆగమని చెప్పాడు. సరే అని పక్కన నిలబడ్డారు. కాసేపయ్యాక రెస్టారెంట్ యాజమాని రాఘవేందర్ రూ. 500 ఇస్తుండగా.. ఎలా కనిపిస్తున్నాము. మాకు గ్రూపుకు మొత్తం కలిపి రూ. 50 వేలు కావాలని డిమాండ్ చేశారు.దీంతో యాజమాని అంత ఇవ్వడం కుదరదని చెప్పగా ముగ్గురు హిజ్రాల్లో ఒకరు అక్కడున్న స్టీల్ డస్ట్ బిన్‌తో యాజమాని రాఘవేందర్ తలపై బలంగా కొట్టారు. తల, ముక్కుకు గాయాలై తీవ్ర రక్తస్రావం అయింది. దీంతో రెస్టారెంట్ సిబ్బంది యజమానిని సమీప దవాఖానకు తీసుకెళ్లారు. అనంతరం రెస్టారెంట్ క్యాషియర్ వినయ్ మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో దాడి చేసిన హిజ్రాలపై ఫిర్యాదు చేశాడు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భర్తతో అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళకు దేహశుద్ధి



**చట్టం హయత్‌నగర్ :** భర్తతో మరో మహిళ అక్రమ సంబంధం పెట్టుకుందన్న ఆరోపణలతో ఆమెకు భార్య దేహశుద్ధి చేసింది. భర్తతో పాటు మహిళను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నప్పటికీ ఘటన స్థలం నుంచి భర్త పారిపోయాడు. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది.

వివరాల్లోకి వెళితే.. ఎల్బీనగర్‌కు చెందిన కొత్తపల్లి శ్వేత, ప్రశాంత్ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరికి 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. శ్వేత తండ్రి చనిపోవడంతో ఆమెకు తండ్రి చేసే ఉద్యోగం కారుణ్య నియామకం ద్వారా వచ్చింది. మంచిగా సంసారం సాగుతుందనుకున్నా సమయంలో ప్రశాంత్.. పెద్ద అంబర్‌పేటలోని లక్ష్మారెడ్డి పాలెంలో ఉంటున్న ప్రైవేట్ టీచర్ వాణితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు.కొద్దికాలంగా భర్త ప్రవర్తనలో మార్పు గమనించిన శ్వేత అతని కదలికలపై నిఘా పెట్టింది. ప్రశాంత్ ఎల్బీనగర్ నుండి హయత్ నగర్, లక్ష్మారెడ్డి పాలెం వెళ్లి వాణితో గడుపుతున్నాడు. ఆ వెంటనే ప్రశాంత్‌ను గమనిస్తూ వచ్చిన శ్వేత ఒకే ఇంట్లో ప్రశాంత్ వాణితో ఉండడాన్ని గమనించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఇది గమనించిన ప్రశాంత్ గోడ దూకి పారిపోయాడు. భర్తతో అక్రమ సంబంధం పెట్టుకున్న వాణిని చితకబాదింది శ్వేత. తన తండ్రి మరణించగా వచ్చిన డబ్బులు 30 లక్షల నగదు, కారు, స్కూటీ, బంగారు నగలు వాణికి ఇచ్చాడని శ్వేత ఆరోపిస్తుంది. తనకు న్యాయం చేయాలని శ్వేత సరూర్ నగర్‌లోని మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

## కాళేశ్వరం కడితే మేం అడ్డుకున్నమా?



**చట్టం హైదరాబాద్:** తెలంగాణ నుంచి నీళ్ల తరలింపుపై మళ్లీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్రలకు తెరలేపారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో పచ్చబడ్డ రాష్ట్రాన్ని మళ్లీ ఎండబెట్టే పన్నాగానికి పదును పెట్టారు. వివాదాస్పదమైన బనకచర్ల పథకాన్ని తెరపైకి తెచ్చారు. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని ఒక సభలో మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం కట్టుకుంటే మేం అడ్డుకున్నామా? గోదావరి వృథాజలాల ఆధారంగా బనకచర్ల కట్టుకుంటే తప్పేమిటి?' అంటూ వ్యాఖ్యానించారు. ఏపీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై తెలంగాణవాదులు భగ్గుమంటున్నారు. జలరంగ నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. అసలు గోదావరి బేసిన్‌లో ఉన్నవి మిగులు జలాలేనని, వరదజలాలు ఎక్కడివని ప్రశ్నిస్తున్నారు. గతంలో పలు సందర్భాల్లో గోదావరి ట్రిబ్యునల్ చెప్పిన విషయాలను ఉటంకిస్తున్నారు.కానీ, చంద్రబాబు మాత్రం ట్రిబ్యునల్ ఉత్తర్వులు ఉల్లంఘిస్తూ బనకచర్లపై ముందుకెళ్తున్నారని ఆక్షేపిస్తున్నారు. ఒకవేళ, ఏపీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును నిర్మించాలనుకుంటే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం తెలంగాణ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని జలరంగ, న్యాయ నిపుణులు చెప్తున్నారు. తెలంగాణ ప్రభుత్వానికి డీపీఆర్ సమర్పించి పర్మిషన్ వచ్చిన తర్వాతే ముందుకెళ్లాల్సి ఉంటుందని స్పష్టంచేస్తున్నారు. కేటాయింపులేని వరద జలాలను సాకుగా చూపి మన నీళ్లను తీసుకెళ్లేందుకు యత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కాళేశ్వరం కట్టుకుంటే తాము అడ్డుకోలేదంటూ అక్కసు వెళ్లగక్కారని తెలంగాణవాదులు భగ్గుమంటున్నారు. చంద్రబాబు కుట్రలపై తెలంగాణ సర్కారు ఉదాసీనంగా వ్యవహరించవద్దని, వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం చేయడంతో ఇప్పుడు తెలంగాణ ప్రజలు నీళ్లకోసం అల్లాడే పరిస్థితి వచ్చిందని చెప్తున్నారు. ఇప్పుడు కూడా రాజకీయ అవసరాల కోసం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడితే ఊరుకోబోమని హెచ్చరిస్తున్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
గురువారం
06.03.2025


# నగరం నడిబొడ్డున చెరువును పూడ్చేస్తున్నారు.. హైడ్రాకు కనిపించడం లేదా..

**చట్టం బంజారాహిల్స్, :** చెరువులు, కుంటల పరిరక్షణే లక్ష్యం అంటూ పేదలు నివాసం ఉంటున్న బస్తీలు, కాలనీల్లో హల్‌చల్ చేస్తున్న హైడ్రా అధికారులు నగరం నడిబొడ్డున చెరువును అడ్డగోలుగా పూడ్చేస్తుంటే చోద్యం చూస్తున్నారా..? శివారు ప్రాంతాల్లోనే తప్ప నగరం మధ్యన ఉన్న చెరువుల్లో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు జరుగుతుంటే పట్టించుకోరా..? అంటూ జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బంజారాహిల్స్ రోడ్ నెం 1లోని తాజ్ బంజారా చెరువును గతంలో హమీద్‌కుంట అని పిలిచేవారు. గుండ్ల చెరువుగా రెవెన్యూ రికార్డుల్లో ఉండే ఈ చెరువు చుట్టూ ఆక్రమణలు రాకుండా చూడడంతో పాటు వాకర్ల కోసం గత ప్రభుత్వ హయాంలో 900 మీటర్ల మేర వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని చేపట్టారు. కాగా ఇటీవల బంజారాహిల్స్ రోడ్ నెం 1లోని శివాలయం పక్కన జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మొక్కలు నాటి పార్కుగా ఏర్పాటుచేశారు. అయితే కొంతమంది ప్రైవేటు వ్యక్తులు చెరువులోని స్థలంలోకి చొచ్చుకుని వెళ్లి నిర్మాణ వ్యర్థాలు నింపి సుమారు 500 గజాల మేర చెరువును పూడ్చివేశారు. పదుల సంఖ్యంలో ట్రిప్పర్లతో భవన నిర్మాణ వ్యర్థాలు తీసుకువచ్చి చెరువులో పోయడంతో అసలే కబ్జాలతో నిండిపోయిన తాజ్ బంజారా చెరువు మరింత కుంచించుకపోయింది.జీహెచ్ఎంసీ పేరుతో సాగుతున్న చెరువు పూడ్చివేత వెనక స్థానికంగా ఉన్న కొంతమంది వ్యక్తుల హస్తం ఉందని, తమ గేదెలను, ఆవులను పూడ్చివేసిన స్థలంలో ఉంచేందుకే ఈ పనిచేశారని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు చెరువు ప్రారంభంలో సైతం అంబేద్కర్‌నగర్ బస్తీవైపు నాలాను అనుకుని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు చెరువులో మట్టి డంపింగ్ చేస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లేక్ వ్యూ బంజారా ఫంక్షన్ హాల్‌తో పాటు మరికొన్నినిర్మాణాల్లో కొంత భాగంగా తాజ్ బంజారా చెరువు బఫర్ జోన్‌లో ఉన్నాయని రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారులు గుర్తించి వారికి నోటీసులు జారీ చేశారు. అయితే ఇటీవల వారు సైతం చెరువులో వ్యర్థాలను పారవేస్తూ కాలుష్యానికి కారణంగా మారుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ రంగంలోకి దిగి తాజ్ బంజారా చెరువులో వ్యర్థాలను తొలగించాలని, చెరువును పూడ్చిన వారిని గుర్తించి



చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా తాజ్ బంజారా చెరువులోకి ఇష్టారాజ్యంగా డ్రైనేజీ నీరు వదులుతుండడంతో చెరువుమొత్తం కాలుష్య కాసారంగా మారింది. డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో మురుగునీటితో పాటు తీవ్రమైన దుర్వాసనలు వెదజల్లుతున్న తాజ్ బంజారా చెరువును శుభ్రం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రేపు ఐసెట్ నోటిఫికేషన్ విడుదల.. 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

**చట్టం హైదరాబాద్ :** ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల కానుంది. అభ్యర్థులు మార్చి 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చు. ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు రూ. 550, బీసీలు, జనరల్ విద్యార్థులు రూ. 750 ఫీజుగా చెల్లించాలి. ఆలస్య రుసుము లేకుండా మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్ 8, 9 తేదీల్లో ఐసెట్ పరీక్షలను నిర్వహిస్తామని ఐసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ రవి తెలిపారు.




# కేసీఆర్‌పై కోపంతో రైతులకు అన్యాయం చేయొద్దు..: హరీష్‌రావు



**చట్టం సిద్దిపేట జిల్లా:** బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రంగనాయక సాగర్ లోకి నీటిని విడుదల చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. చిన్న కోడూరు మండలం, చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్ట్‌ను హరీష్ రావు బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజక వర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుందని, తన కోరిక మేరకు ఒక్క టీఎంసీ నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారన్నారు.గత ప్రభుత్వం (బీఆర్ఎస్) చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచి పెట్టాలని చూస్తోందని, ఎస్ఆర్ఎస్పీ నీరు తగ్గినా కూడా కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశామని హరీష్ రావు చెప్పారు. మేడిగడ్డలోని ఒక్క బ్లాక్‌లోని ఒక పిల్లర్ మాత్రమే కుంగితే బీఆర్ఎస్ పై బురద జల్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ రైతులకు అన్యాయం చేయవద్దని కోరారు. కల్లులేని కబోదుల్లగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని అని.. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరవాలని హరీష్ రావు సూచించారు.కాగా ప్రభుత్వ భూముల అమ్మకానికి కాంగ్రెస్ సర్కార్ పన్నాగం వేసిందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. భూములు అమ్మే ప్రసక్తే లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంచు భూమిని కూడా అమ్మబోమని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి.. ఇప్పుడు రూ. వేల కోట్ల విలువైన భూములను వేలం వేసేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియామకానికి గత నెల 28న టెండర్లు పిలవడం సర్కారు దిగజారుడు తనానికి పరాకాష్ఠ అన్నారు. తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ అయిందని టెండర్ నోట్‌లో ప్రస్తావించారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించిన తెలంగాణను కాంగ్రెస్ 14 నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శించారు.

# త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోంది

▶ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**ఢిల్లీ:** ప్రజల్లో నైపుణ్యాభివృద్ధి, ప్రతిభను పెంపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోనే ఉద్యోగ కల్పన సాధ్యమవుతుందని ప్రధాని మోదీ అన్నారు. అప్పుడే ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని చెప్పారు. ఇందుకు భాగస్వామ్యపక్షాలన్నీ కలిసి రావాలని, నైపుణ్యాభివృద్ధికి, ఆవిష్కరణలకు తోడ్పాటు అందించాలని కోరారు. బడ్జెట్ అనంతరం ఉద్యోగ కల్పన అంశంపై నిర్వహించిన వెబినార్‌లో ఆయన పాల్గొని బుధవారం మాట్లాడారు. 2014 నుంచి ఇప్పటి వరకు 3 కోట్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ అందించామని ప్రధాని మోదీ తెలిపారు. 1000 ఐటీఐలను అప్‌గ్రేడ్ చేయడంతో పాటు, ఐదు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను నెలకొల్పాలనుకుంటున్నట్లు చెప్పారు. దేశ అభివృద్ధికి ప్రతిభ, సామర్థ్యాల పెంపు మూల స్తంభాలని పేర్కొన్నారు. దేశ విద్యా విధానం ప్రస్తుతం పరివర్తన చెందుతోందన్నారు. భారత్ ప్రస్తుతం 3.8 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని చెప్పారు. ఏఐ సామర్థ్యాలను పెంచుకోవడం కోసం త్వరలో నేషనల్ లార్జ్ లాంగ్వేజీ మోడల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మోదీ ఈ సందర్భంగా తెలిపారు.

# పశు వైద్యశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం, మెదక్ ప్రతినిధి :** పాడిపశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు, వ్యాక్సినేషన్లు చేయాలని పశువైద్య అధికారులకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మండలంలోని మాసాయిపేట లో ఉన్న పశు వైద్యశాలను, బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. పశువులకు వ్యాధులు రాకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. . పశువులకు అందిస్తున్న వైద్య సేవలు, పరి శీలించారు. పశువైద్య శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాడి పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే తలసాని



**చట్టం బేగంపేట, :** ప్రజలకు మేలు జరిగే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బన్సీలాల్‌పేట డివిజన్‌కు చెందిన 7 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి కుటుంబాలలో ఆడపడుచు పెండ్లి ఆర్థికంగా ఎంతో భారంతో కూడుకున్నదని పేర్కొన్నారు. వారికి కొంత చేయూతను ఇవ్వాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం అందించే గొప్ప కార్యక్రమం ప్రారంభించిందని చెప్పారు. అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, తహసీల్దార్ కార్యాలయం ఆర్ఐలు సత్య ప్రసాద్ రావు, ప్రణీత్ రావు, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేషన్ రాజు, ఆకుల హరికృష్ణ, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, మహేష్ కుమార్ యాదవ్, గజ్జెల శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న అంశం.. కాంగ్రెస్ నేతలు ఏమన్నారంటే



**చట్టం హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్లన్న వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లన్నకు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కుల గణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు.

**మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క భేటీ**

కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానా రెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు.

**బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు: వంశీ చంద్ రెడ్డి**

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం



**చెన్నై:** దక్షిణాది రాష్ట్రాల్లో డీలిమిటేషన్ సెగ రాజుకుంటున్నది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని కేంద్రం భావిస్తోంది. కేంద్రం అనుసరించబోతున్న ఈ విధానంపై దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం భారీగా లాభపడతాయని ఐదు రాష్ట్రాల సీఎంలు, రాజకీయ పార్టీల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్ అంశంపై ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ తాజాగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తాజా జనాభా లెక్కల ఆధారంగా ఉంటే పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ గట్టిగా వ్యతిరేకిస్తున్నది..దీన్ని ఏమాత్రం అంగీకరించబోమని స్పష్టం చేశారు.

# ఆ నిర్ణయం తీసుకుంటే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం



**చట్టం హైదరాబాద్:** జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాలను డీ - లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని, కేవలం ఉత్తరాది రాష్ట్రాలు లాభపడతాయని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఎంపీ స్థానాల విధానాన్నే కొనసాగించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జనాభా ప్రాతిపధికన లోక్ సభ స్థానాలను డీ లిమిటేషన్ చేస్తే జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రమే లాభం జరుగుతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల దక్షిణాది రాష్ట్రాలలో జనాభా సంఖ్య తక్కువగా ఉందని వినోద్ కుమార్ తెలిపారు. 1971 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకుని లోక్‌సభ స్థానాలను నిర్ణయించారని, ఇక ముందు కూడా ఇదే పద్ధతిని కొనసాగించాలని, అవసరం అయితే అందుకు రాజ్యాంగాన్ని సవరించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈరోజు అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాన్ని తప్పు బట్టారాని, ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తోందని వినోద్ కుమార్ అన్నారు. ఉదాహరణకు తీసుకుంటే 1971 జనాభా లెక్కల ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం జనాభా 8.8 కోట్లు కాగా, తాజా జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకుంటే 24 కోట్లకు చేరుతుందని, దీంతో యూపీలో ఎంపీ స్థానాలు అమాంతం భారీగా పెరుగుతాయని వినోద్ కుమార్ వివరించారు. రానున్న రోజుల్లో తమ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో కార్యాచరణను రూపొందిస్తామని వినోద్ కుమార్ ప్రకటించారు.

# ఫలించిన హరీశ్‌రావు కృషి.. రంగనాయక సాగర్‌కు నీటి ఎత్తిపోతలు ప్రారంభం



" ఓ వైపు ఎండిపోతున్న పంటలు... మరోవైపు రంగనాయకసాగర్‌లో అడుగంటుతున్న జలాలు" ఈ పరిస్థితిని చూసి దిగాలుగా ఉన్న సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ప్రయత్నం ఫలించింది. మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్ మీదుగా రంగనాయకసాగర్ రిజర్వాయర్‌లోకి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని హరీశ్ రావు ఇటీవల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఆ లేఖకు స్పందన లేకపోవడంతో ఫోన్ చేసి మాట్లాడారు. రైతుల కష్టాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. వెంటనే నీరు ఎత్తిపోయకుంటే 50 వేల ఎకరాల్లో పంట ఎండిపోతుందని.. రైతులంతా తీవ్రస్థాయిలో నష్టపోతారని.. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యాసంగి పంట చేతికొచ్చేదాకా సాగునీటిని అందుబాటులో ఉంచాలని.. గడిచిన నాలుగేళ్ల పాటు సాగునీరు అందించిన తీరును వివరించారు. కనీసం 1టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని కోరారు.ఈ క్రమంలోనే ఈ రోజు ఉదయం అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి రంగనాయక సాగర్‌లోకి గోదావరి జలాలు ఎత్తిపోయడం ప్రారంభించారు. ఇదిలా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని.. ఎందుకూ పనికిరాదని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు ఇదే కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగాలైన అన్నపూర్ణ, రంగనాయకసాగర్ రిజర్వాయర్ల ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోస్తూ పంటలకు నీరందిస్తున్నారనే చర్చ జరుగుతున్నది.

# ఆరాంఘర్ చౌరస్తాలో 2.3 కేజీల గంజాయి స్వాధీనం



**చట్టం బండ్లగూడ :** ఒడిశా కేంద్రంగా గంజాయిని తీసుకొచ్చి హైదరాబాద్‌లో అమ్మకాలు చేపడుతున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు నిఘా పెట్టి అరెస్టు చేశారు. శంషాబాద్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్‌ఎండెడ్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రదీప్ కుమార్, గజన్‌లాల్ ఇద్దరు స్నేహితులు. వీరిద్దరూ కొన్ని రోజులుగా కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగించారు. కానీ సరిపడా డబ్బులు రాకపోవడంతో.. అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అమ్మకంపై దృష్టిసారించారు. ఈ క్రమంలో గజన్‌లాల్ ఒడిశా నుంచి గంజాయిని తీసుకువచ్చి హైదరాబాద్‌లోని ప్రదీప్‌కు సరఫరా చేసేవాడు. ప్రదీప్ వాటిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి రూ. 150లకు రిటైల్ షాపులలో అమ్మకాలు చేస్తున్నారు. కాగా విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ ఆదేశాలతో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఫక్రుద్దీన్, మల్లేష్, నెహ్రూ, గణేష్, నిఖిల్, సాయి శంకర్ ఆరాంఘర్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో గజన్ లాల్, ప్రదీప్ కుమార్‌ను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 2.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని మరిన్ని వివరాల కోసం వారిని విచారిస్తున్నారు.

# బొట్టుపెట్టుకొచ్చాడని విద్యార్థిపై ఆగ్రహం..



చట్టం హైదరాబాద్: బొట్టు పెట్టుకుని స్కూల్‌కు వచ్చిన విద్యార్థిపై ప్రిన్సిపాల్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. వాష్‌రూమ్‌కు తీసుకెళ్లి బొట్టు కడిగించాడు. హయత్‌నగర్ సూర్యనగర్ కాలనీకి చెందిన ప్రకాష్‌రెడ్డి కుమారుడు నందకిషోర్‌రెడ్డి పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోగల లక్ష్మారెడ్డి పాలెంలోని క్యాండర్ ప్రైన్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. సోమవారం ఉదయం బొట్టుపెట్టుకుని స్కూల్‌కు హాజరయ్యాడు, ప్రార్థన అనంతరం ప్రిన్సిపాల్ లక్ష్మయ్య విద్యార్థుల యూనిఫామ్స్ చెక్ చేస్తున్న క్రమంలో నందకిషోర్‌రెడ్డి వద్దకు వచ్చి బొట్టు ఎందుకు పెట్టుకువచ్చావంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. విద్యార్థి మెడపై నాలుగైదుసార్లు కొట్టి వాష్‌రూమ్‌కు తీసుకెళ్లి బొట్టును కడిగించాడు. గతంలో కూడా విద్యార్థులపై ప్రిన్సిపాల్ ఇలాగే ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థి కుటుంబ సభ్యులు, హిందూ వాహిని ఆర్గనైజేషన్ ప్రతినిధులు స్కూల్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ప్రిన్సిపాల్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్‌ను తొలగించామని యాజమాన్యం తెలిపింది. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తామని చెప్పడంతో ఆందోళనను విరమించారు.

## రంగనాయక సాగర్ ప్రాజెక్టును సందర్శించిన మాజి మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టును సందర్శించిన మాజి మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు...ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు...సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుంది. పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతారని విజ్ఞప్తి చేయగా, అనంతసాగర్ నుండి 1 టిఎంసి నీళ్లను రంగనాయక సాగర్‌కు పంపినందుకు ఉత్తమ్ రెడ్డి కి ధన్యవాదాలు..నా కోరిక మేరకు ఒక్క టిఎంసి నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేసారు.. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తుంది.. ప్రజలకు నష్టం చేయకూడదు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. గతంలో ఎస్సారెస్పీనీరుతగ్గినప్పటికీ, కాలేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరును అందించాం.. కాలేశ్వరంలో 15 రిజర్వాయర్లు బాగున్నాయి, 203 కిలోమీటర్ల టన్నెల్లు బాగున్నాయి, 19 సబ్ స్టేషన్లు బాగున్నాయి, 21 హౌసులు బాగున్నాయి, ప్రెజర్ మైన్లు బాగున్నాయి.1530 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్... 98కిలోమీటర్ల ప్రెజర్ మెన్ పైప్ లైన్.530 మీటర్ల ఎత్తు లిఫ్ట్, 141 టి ఎం సి ల రిజర్వాయర ల సామర్థ్యం ఫైవన్ని బాగున్నాయ్ మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే, అందులో ఒక్క బ్లాక్‌లో ఒక్క పిల్లర్ మాత్రమే కుంగిపోయింది. కానీ గోరంతను కొండంత చేసి బిఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారు. అధికారంలోకి వచ్చారు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. ఈ 15 నెలల్లో మేడిగడ్డలో కొంగిన పిల్లర్లను బాగు చేసే తీరిక ప్రభుత్వానికి లేదు. నేడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. ఆ నీళ్లను లిఫ్ట్ చేసి లక్షల ఎకరాల పంటను కాపాడే అవకాశం ఉంది. కెసిఆర్ మీద కోపంతోనే, బి ఆర్ఎస్ మీద కోపంతోనే, తెలంగాణ రైతులకు అన్యాయం చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ ప్రాంతంలో 5001000 ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఈరోజు రంగనాయక సాగర్ కింద, అనంతగిరి కింద, మల్లన్న సాగర్ కింద పండే పంట కాలేశ్వరం పంట కాదా? కళ్లు ఉండి కల్లు లేని కబోధుల్లా... చెవులు ఉండి చెవిటివాళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి. కాలేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? రైతులతో పాటు మత్స్య సంపద కూడా పెరిగి, మత్స్యకారులకు ఆదాయం వస్తుంది. అన్ని వర్గాలకు మంచిచేసే ఇలాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకూడదు. కాలేశ్వరం తెలంగాణకి వరప్రదయిని. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవండి.. లేదంటే చరిత్ర మిమ్ములను క్షమించదు...

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



(**చట్టం /నిజామాబాద్ ప్రతినిధి**)నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో గలజానకంపేట్ గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తానాకలన్ గ్రామానికి చెందిన మెట్టు శ్రీనివాస్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై జానకంపేట్ నుంచి తానాకలన్ గ్రామానికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం అతడిని బలంగా ఢీ కొట్టింది. ఈ దెబ్బకు తీవ్ర గాయాలపాలైన శ్రీనివాస్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాద సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. ప్రమాదానికి గల కారణాలు గుర్తుతెలియని వాహనం వివరాలు తెలుసుకునే దిశగా పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరిన్ని వివరాలకు కాస్త సమయం పట్టే అవకాశం ఉంది.

## ఎంపీ రఘునందన్ రావును కలిసిన తూప్రాన్ లారీ యజమానులు



**చట్టం మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లా బిజెపి తూప్రాన్ పట్టణ అధ్యక్షుడు భూమన్న గారి జానకి రామ్ గౌడ్ మరియు లారీ అసోసియేషన్ సభ్యులు తూప్రాన్ మనోహరాబాద్ పరిధిలో గల ప్లాజా వాహనాల సమస్యల పై ఎంపీ రఘునందన్ రావు సమస్యలను దగ్గరికి తీసుక వెళ్లడం జరిగిందని జానకిరామ్ గౌడ్ తెలిపారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు వెంటనే స్పందించి టోల్ ప్లాజా అధికారులతో మాట్లాడుతూ ఇంతకు ముందుకు ఉన్న టోల్ కాంట్రాక్టర్ లోకల్ పాస్ ల నుంచి ఎలాగైతే నడిపించారూ అలాగని కొత్త కాంట్రాక్ట్ కూడా పాసులు ఇవ్వాలని టోల్ అధికారులతో మాట్లాడటం జరిగింది లారీ అసోసియేషన్ సభ్యులు లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాసరావు మనోరాబాద్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ అసెంబ్లీ కన్వీర్ సాయిబాబా జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి సీనియర్ నాయకులు నరేష్ గౌడ్ ఎంపీ రఘునందన్ రావు కి కృతజ్ఞతలు తెలపడం జరిగిందని తెలిపారు అనంతరం బాలేష్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ యాదవ్ భారీ ఎత్తున 50 మంది లారీ యజమానులు ఎంపీ కలిసినారు అని అన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలన

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం, మెదక్ ప్రతినిధి :**నేటి నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని బుధవారం పట్టణంలోనిమెదక్ జిల్లా కేంద్రంలో బాలుర జూనియర్ కళాశాల మరియు TGRS లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్క్రైబ్ విధానం గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పరీక్ష మొదటి రోజు 6410, పరీక్ష రాయాల్సి ఉండగా 6,180 మంది పరీక్షకు హాజరయ్యారని 230 వివిధ కారణాల వల్ల పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు.సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సమన్యాయం, రెండు కళ్ల సిద్ధాంతం వట్టి మాటలే

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :**



- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.
- కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకించలేదని, సముద్రంలో కలిసే నీటిని తీసుకువెళ్తున్నాని, తెలంగాణ ఏపీ రెండు కళ్ల లాంటివని, రెండు రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని కోరుకుంటున్నానని అన్నారు.
- పూర్తిగా సత్యదూరమైన వాస్తవాలను ఆయన నిన్న మాట్లాడారు.
- అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్ల, నిర్లక్ష్యం వల్ల కేంద్రంలో ఉన్న బిజేపీ పక్ష పాత దోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతున్నది.
- రేవంత్ రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే దైర్యం లేదు, చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు
- ఢిల్లీని చూస్తే రేవంత్ కు భయం, బాబు గారి పట్ల గురు దక్షిణ
- దీంతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నది
- మీకు రెండు రాష్ట్రాలు రెండు కళ్లు అయితే, నాగార్జున సాగర్ ఎడమ కాల్వను ఎండబెట్టి, సాగర్ కుడి కాల్వ నుంచి నిండుగా నీళ్లు తీసుకుపోతున్నావు.
- ఇదేనా సమన్యాయం.
- కృష్ణా జలాల్లో ఏపీకి తాత్కాలికంగా కేటాయించిన వాటా ప్రకారం 512 టీఎంసీలు రావాలి.
- కానీ మీరు 655 టీఎంసీల నీరు వాడారు
- తెలంగాణకు 343 టీఎంసీ రావాలి. కాని తెలంగాణకు 220 వచ్చింది
- ఢిల్లీలో ఉన్న మీ పలుకుబడి ఉపయోగించి బిజేపీ, చంద్రబాబు తెలంగాణ నోరు కొట్టారు
- నాగార్జున సాగర్, శ్రీశైలం నుంచి రోజుకు రెండు టీఎంసీలు తీసుకుపోతున్నరు.
- తెలంగాణకు సాగు నీరు, తాగు నీరు లేకుండా చేస్తున్నారు.
- హైద్రాబాద్ తాగు నీరు, ఎడమ కాల్వ కింద పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది
- మీరు దత్తత తీసుకున్న మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్, బీమా కింద కూడా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది
- సమన్యాయం మాటల్లో ఉంది, చేతల్లో ఆంధ్రకు మాత్రమే ఉంది. తెలంగాణ విషయంలో మీది పక్ష పాత దోరణి
- కృష్ణా జలాల్లో అన్యాయంగా నీళ్లు తీసుకుపోయి తెలంగాణకు అన్యాయం చేసింది మీరు కాదా
- గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా సముద్రంలో కలిసే నీళ్ళు తీసుకుపోతే తప్పేంటి అంటున్నారు.
- కృష్ణా నది విషయంలోనూ అదే జరిగింది. పెన్నా బేసిన్ లో ప్రాజెక్టులు కట్టి నదీ పరివాహక ప్రాంతం బయట కృష్ణా జలాలు వాడుతున్నారు.
- ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టి తెలంగాణ నోరు కొట్టారు.
- అత్యధిక ప్రాంతం తెలంగాణలో పారితే, ఎక్కువ వాటా లేకుండా అన్యాయం చేసారు.
- అందుకే తెలంగాణ ఉద్యమం పుట్టింది
- గోదావరి జాలల విషయంలోనూ అదే పని చేస్తున్నరు.
- బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను గోదావరి నుంచి పెన్నా బేసిన్ కు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.
- బచావత్ ట్రిబ్యునల్ గోదావరి లో 1480 టీఎంసీలను ఉమ్మడి ఏపీకి కేటాయించింది.
- అప్పటి ప్రభుత్వ జీవోల ప్రకారమే 968 టీఎంసీ తెలంగాణకు కేటాయించారు.
- కానీ వాడకంలో ఎప్పుడూ 200 టీఎంసీలు దాటలేదు.
- అందుకే కేసీఆర్ సీఎం అయ్యాక గోదావరి నదిని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో 240 టీఎంసీలతో కాళేశ్వరం ప్రాజెక్టును, 47 టీఎంసీలతో సమ్మక్క సాగర్, 65 టీంఎంసీలతో సమ్మక్క సాగర్ ను, 12 టీఎంసీలతో వార్ధా ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు.
- కానీ చంద్రబాబు సీఎం కాగానే ఒక్కో ప్రాజెక్టు డీపీఆర్ లు వాపస్ వస్తున్నాయి.
- కేసీఆర్ శక్తి యుక్తులతో కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు సాధించారు
- సీతమ్మ సాగర్, సమ్మక్క సాగర్, వార్ధా, కాళేశ్వరం మూడో టీఎంసీలకు అన్ని అనుమతులు సాధించి చివరి స్టేజీలో ఉంది.
- ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం, చంద్రబాబు తన పలుకుబడి కేంద్రంలో ఉపయోగించి డీపీఆర్ లు వాపస్ వచ్చేలా చేసిండు.
- రేవంత్ రెడ్డికి బిజేపిని ప్రశ్నించే తెగువ లేదు, తెలివి లేదు.
- ఢిల్లీలో రేవంత్ రెడ్డిని జర్నలిస్టులు ప్రశ్నలు అడిగితే అవగాహన లేక ఐ యామ్ నాట్ రైట్ ద పర్సన్ అని పక్కకు తప్పుకున్నడు.
- ఈయన చంద్రబాబును ఎదురించి చంద్రబాబును ప్రాజెక్టులు సాధిస్తారా, అక్రమ ప్రాజెక్టులను ఆపగలుగుతారా?
- చంద్రబాబు దగ్గర పని చేసిన వారిని తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారులుగా నియమించాడు.
- తెలంగాణకు ఎలా న్యాయం జరుగుతుంది.
- కాళేశ్వరం మంచిది అన్నరు. కనీసం ఒక మాట నిజం చెప్పారు.
- కానీ, నేను కాళేశ్వరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయలేదు అన్నడు.
- 13.06.2018 నాడు చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖను విడుదల చేస్తున్నా.
- కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు.
- కానీ కాళేశ్వరం అడ్డుకోలేదు అని మాట్లాడారు.
- బనకచర్ల ద్వారా 200 టీఎంసీలు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు.
- ఒక్క కాళేశ్వరమే కాదు, వారు దత్తత తీసుకున్న పాలమూరు జిల్లాలో కల్వకుర్తి నీటి కేటాయింపులు పెంచితే దాన్ని వ్యతిరేకిస్తూ లేఖ రాసారు, పాలమూరు ఎత్తి పోతల, డిండి ఎత్తిపోతల పథకాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసారు.
- శాంపిల్ గా కొన్ని విడుదల చేస్తున్నాం. ఇంకా పదుల సంఖ్యలో చంద్రబాబు, ఆయన ప్రభుత్వం రాసిన లేఖలు ఉన్నయి. మీరేమో ఎలాంటి అనుమతులు లేకుండా బనకచర్ల ద్వారా నీళ్లు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తారు.
- కానీ తెలంగాణలో రాష్ట్ర విభజన కంటే ముందే ప్రారంభమైన పాత ప్రాజెక్టులైన పాలమూరు, డిండి, కాళేశ్వరం ప్రాజెక్టులను వ్యతిరేకిస్తారు. పాత ప్రాజెక్టులను వ్యతిరేకిస్తారు, మీరు మాత్రం కొత్త ప్రాజెక్టులకు ఎవని అనుమతి లేదు, ఢిల్లీలో నాకు అధికారం ఉందని దంచుకుపోతా అంటున్నరు.
- ఇది సమన్యాయం ఎట్లా అయితది. ఇది రెండు కళ్ల సిద్ధాంతం ఎట్ల అయితది.
- కాళేశ్వరం అనేది తెలంగాణ లైఫ్ లైన్. 18.25లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 18.83లక్షల ఎకరాల స్థిరీకరణ. హైద్రాబాద్ సహా, సగం తెలంగాణకు సాగు, తాగు నీరు అందించే ప్రాజెక్టు. దీన్ని వ్యతిరేకించడం అంటే తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేయడం.
- తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ చంద్రబాబు డజన్ల కొద్దీ ఉత్తరాలు రాసిండు
- బనకచర్ల కోసం ఆనాటివి మర్చిపోయి ఇప్పుడు మాట్లాడితే మేం మర్చిపోం కదా
- తెలంగాణకు న్యాయం కోసం ఏనాడు చంద్రబాబు మాట్లాడలేదు, ఏపీ హక్కుల కోసమే మాట్లాడారు
- తెలంగాణకు అన్యాయం చేయడంలో చంద్రబాబు, జగన్ లది ఒకే బాట సూటిగా అదుతున్న. గోదావరి 969 టీఎంసీలు నీళ్లు కేటాయించారు కదా.
- ముందు మా నికర జలాల మీద నిర్మిస్తున్న ప్రాజెక్టులను ఆపండి
- నికరజలాల వినియోగం కోసం నిర్మిస్తున్న సీతమ్మసాగర్, సమ్మక్క సాగర్, కాళేశ్వరం మూడో టీఎంసీ, వార్ధా ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ లేఖ రాసారు.
- నిజంగా తెలంగాణ మీద ప్రేమ నిజం అయితే, రెండు కళ్ల సిద్ధాంతం నిజం అయితే, సమన్యాయం నిజమైతె ఈ నాలుగు ప్రాజెక్టులు తెలంగాణకు అనుమతి ఇవ్వండి, ఏపీకి అభ్యంతరం లేదు అని కేంద్రానికి ఉత్తరం రాయండి
- గోదావరిలో నీళ్లు చాలా ఉన్నవి అంటున్నారు కదా. కేంద్రానికి వెంటనే లేఖ రాయండి.
- మీ మాటలు నిజం అయితే ఎందుకు అడ్డుకుంటున్నారు.
- మీరు లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నం
- పాలమూరు జిల్లాలో నిర్మిస్తున్న పాలమూరు, డిండి ఎత్తి పోతల పథకాలకు అభ్యంతరం లేదని కేంద్రానికి లేఖ రాసి మీ సమన్యాయం నిరూపించండి.
- సమన్యాయం నిజమే అయితే పాలమూరులో వేసిన ఎన్ జి టి కేసు విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.
- కేసీఆర్ ఎంతో ఆలోచించి 45 టీఎంసీలు పాలమూరు ఎత్తిపోతల కోసం నికర జలాలు కేటాయించి, కేంద్రానికి డీపీఆర్ పంపినం.
- సిడబ్ల్యుసి మాజీ చైర్మన్ బజాజ్ నేతృత్వంలో కమిటి వేస్తే, చంద్రబాబు కిరికిరి పెట్టి, తన పలుకుబడి ఉపయోగించి ఇవాల్టి వరకు రిపోర్టు బయటికి రానివ్వ లేదు.
- ఆ రిపోర్టు వస్తే పాలమూరు ప్రాజెక్టు ఆగదు, మీ సమన్యాయం నిజం అయితే ఎందుకు పాలమూరు మీద ఎన్జీటి కేసు వేసారు
- చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నం.
- ఢిల్లీ చంద్రబాబు చేతుల్లో ఉంది. పలుకుబడి ఉపయోగించి బడ్జెట్ లో ఏపీకి డబ్బులు తెచ్చుకున్నరు.
- సమన్యాయం అయితే తెలంగాణకు బడ్జెట్ లో గుండు సున్నా ఎందుకు వచ్చింది
- రేవంత్ రెడ్డికి చేతకాలేదు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు చేసిందేం లేదు
- సమన్యాయం అని చెబుతున్న మీరు ఎందుకు మాట్లాడలేదు.
- ఎందుకంటే మీ రెండు కళ్లు ఆంధ్రప్రదేశ్ దిక్కే చూస్తున్నయి

## కొడవటంచ జాతరకు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం, కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరుగుతున్న జాతర ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. జాతరకు వచ్చేభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్ధవంతమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాటు పనులతో పాటు భద్రతా ఏర్పాట్లు, మంచినీటి సదుపాయాలు, పార్కింగ్, పారిశుద్ధ్య మరియు ఇతర ఏర్పాటు పనులను స్వయంగా పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ట్రాఫిక్ నియంత్రణ, మెడికల్ క్యాంప్‌ల ఏర్పాటు, తాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు సౌకర్యాలు వంటి తదితర పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వాహనాలు పార్కింగ్ చేసేందుకు పార్కింగ్ స్థలాన్ని గుర్తించి వాహనాలు క్రమబద్ధీకరణకు సైనేజి బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు, నిర్వాహకులు కలిసి సమన్వయంతో పనిచేసి భక్తులకు ఉత్తమ సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.అంతకు ముందు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు, అర్చకులు దేవాలయ సంప్రదాయం ప్రకారం జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనం అందచేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పి బోనాల కిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, విద్యుత్ డీఈ పాపిరెడ్డి, ఆలయ ఈవో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కమిషన్ అధ్యక్షుని సన్మానం



చట్టం ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమితులైనా ఎండీ జహంగీర్ ను ఈరోజు ముస్తాబాద్. BRS పార్టీ కార్యాలయంలో సన్మాననించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ BRS. పార్టీ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామి, కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్.ఈ కార్యక్రమంలో నాయకులు కంచం నర్సింలు, ఎండి. జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి, పుల్లూరి శ్రీనివాస్, సుంచు రాజు, లోకం శ్రీను, అశోక్, సంజీవ్, సోషల్ మీడియా వారియర్ పరిధిపేట వెంకటేష్ తదితరులు సన్మానించారు.

## పరీక్షలు ఎలా వ్రాయాలి? ఎలా సిద్దపడాలి?



ఉభయ తెలుగు రాష్ట్రాల లో పరీక్షల సీజన్ వచ్చేసింది ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి పదవ తరగతి పరీక్షలు ఈ నెల 21 నుండి ప్రారంభం కానున్నాయి పరీక్షల సీజన్ లో విద్యార్థులు పాటించదగ్గ నియమాలు

(1) పరీక్షలు దగ్గరపడ్డాయి కావున మనస్సు ప్రశాంతంగా ఉంచుకోండి. ఆత్మవిశ్వాసం కోల్పోవద్దు. భయం, చిరాకు, నిరాశ, ఆందోళనలు ప్రక్కన పెట్టాలి. (2) మీరు ఇన్ని రోజులు చదివారు, అభ్యసించారు, విన్నారు, కృషి చేసారు కావున మీదే విజయం అని పాజిటివ్ థింకింగ్ తో ఉండండి. (3) సమయం వృదా చేయకుండా మంచి ప్లానుతో, పట్టుదలతో ప్రీవియస్ పేపర్స్, మోడల్ పేపర్లు ఎక్కువగా చదవండి. (4) పరీక్షలకు వచ్చేటప్పుడు మరీ ఎక్కువగా లేక అస్సలు తినకుండా ఉండకండి. మితంగా తినండి (ఆయిల్ తక్కువగా ఉన్న టిఫిన్, ఆహారం తీసుకోండి) పోషక విలువలు కలిగిన ఆహారంతో పాటు, పండ్ల రసాలు శక్తితో నింపుతాయి. (5) మరీ ఇబ్బంది, బిగుతుగా ఉండే దుస్తులు ధరించకుండా, అనుకూలంగా ఉండే డ్రెస్సులు వేసుకోండి. (6) మీరు కూర్చున్న స్థలంలో అనవసర కాగితాలు లేకుండా చూసుకోండి. కూర్చున్న తర్వాత ఐదు సార్లు శ్వాస గట్టిగా పిలుస్తూ వదులుతూ రిలాక్స్ అవ్వండి. ఇలా చేయడం వల్ల పరీక్ష రాసేంతవరకు ఎంతో ప్రశాంతంగా ఉంటారు. (7) ప్రశ్నాపత్రము చేతికి రాగానే ప్రశ్నాపత్రాన్ని నిబంధనలతో పాటు చదవండి. (8) ఏ ఏ ప్రశ్నలకు సమాధానాలు ఎలా వ్రాయాలో నిర్ణయించుకోండి. మీకు బాగా తెలిసిన సమాధానాలు చక్కగా మొదట వ్రాయండి. (9) సమాధానాలు మధ్యలో గుర్తు రాకపోతే, మీరు ఆ ప్రశ్నకు సమాధానం చదివిన తీరు జ్ఞాపకం చేసుకోండి. (10) మీరు రాసే సమాధానాలలో అందంగా, నీట్ గా, విషయవంతంగా ప్రజెంట్ చేయండి. (11) మీరు వ్రాసే సమాధానాలలో హెడ్డింగ్స్, సబ్ హెడ్డింగ్స్ బాగా కనిపించేలా చేయండి (అవసరమైతే బ్లూ, బ్రౌన్, పింక్ స్కెచ్ లు ఉపయోగించండి. స్కెచ్ వాడకానికి అనుమతి ఉంటే). జామెంట్రీ బాక్స్ లో వస్తువులు, హాల్ టికెట్ తో పాటు ఆత్మవిశ్వాసం, ధైర్యం, పాజిటివ్ థింకింగ్ లను నింపుకోండి. (12) మీకు సమాధానాలు తెలియని ప్రశ్నల వద్ద అనవసరంగా విలువైన కాలాన్ని వృధా చేయవద్దు. బాగా సమాధానాలు తెలిసిన వాటినే ముందుగా వ్రాయండి. (13) జరిగిపోయిన పరీక్షల గురించి ఎట్టి పరిస్థితులలో ఆలోచించవద్దు. (14) ఒక్క మార్పు, రెండు మార్కుల ప్రశ్నలకు చాలా దీర్ఘ సమాధానాలు వ్రాస్తూ సమయాన్ని వృధా చేయకండి. (15) ప్రతిరోజు ఉదయం లేవగానే నేను పరీక్ష బాగా వ్రాస్తాను అని 7 సార్లు అనుకోండి. (16) మీ విద్యా సంస్థ, పేరెంట్స్ ఫోన్ నెంబర్లు మీ దగ్గర ఉండటం వల్ల ఏదైనా సమస్య ఏర్పడితే వీరి సహాయం పొందవచ్చు. (17) ప్రశ్నాపత్రం, జవాబు పత్రం, కోడ్ సిస్టం లో దేనిగురించి అయినా అనుమానం వస్తే నిస్సందేహంగా ఇన్విజిలేటర్ ని అడగండి. ప్రశ్న నెంబర్ రాసి జవాబు రాయండి. ప్రశ్న మొత్తాన్ని వ్రాయవద్దు. (18) సెల్ ఫోన్, స్లిప్స్, అనవసరమైన వస్తువులు తీసుకెళ్లవద్దు. (19) పరీక్ష చివరి సమయం దాకా పరీక్ష హాల్లో ఉండండి. (20) ఏదైనా ప్రశ్న, బిట్ తెలియకపోతే కొంతైనా వ్రాయడానికి ప్రయత్నించండి. అనుమానం ఉన్న ప్రశ్నకే చాయిస్ రాయండి. సమయం ఉంటే రాసిన దానిని సరిచూసుకోవచ్చు. (21) విజయం మీ సొంతం అవుతుందని భావించండి. ఎందుకంటే దాని గురించే ఆలోచిస్తున్నారు కాబట్టి మనసును ప్రశాంతంగా పెట్టుకొని పరీక్ష రాస్తే మంచి మార్కులు సాధిస్తారు. ఆల్ ద బెస్ట్

కామిడి సతీష్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ములుగు పల్లి ఉన్నత పాఠశాల
**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా 9848445134**

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001., EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM